వీలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుతున్న
ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక
తెలుగు మాసపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన ప్రతి మండలం నుండి విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
+91 9381910611 , 7989289492



www.prajaswecha.com

# ప్రజా స్వేచ్ఛ

PRAJA SWECHA

రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక






హైదరాబాద్ | సంచిక : 1 | సంపుటి : 121 | ఎడిటర్ : తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి | అక్టోబర్ 2024 | వెల : రూ 10/-





## గ్రూప్-1 మెయిన్స్

### షెడ్యూల్ విడుదల

- 21 నుంచి 27 వరకు మెయిన్ పరీక్షలు
- మధ్యాహ్నం 2 నుంచి 5 వరకు నిర్వహణ

హైదరాబాద్,
తెలంగాణలో 'గ్రూప్-1' మెయిన్స్ పరీక్షల షెడ్యూల్‌ను తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రకటించింది. అక్టోబరు 21 నుంచి 27వరకు గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు నిర్వహించ నున్నారు. ఆయాతేదీల్లో మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పరీక్షలు జరుగ నున్నాయి. అయితే మధ్యాహ్నం 12:30 నుంచే అభ్యర్థులను పరీక్ష కేంద్రంలోకి అనుమతించనున్నారు. -మిగతా 3 లో



## సమాజానికి సమర్థులైన
# పౌరులను అందించండి

- వారిని తీర్చి దిద్దే బాధ్యత టీచర్లుగా మీపైనే ఉంది
- సమాజంలో బదులే కీలక భూమిక పోషించాలి
- కొరివి దయ్యాన్ని నమ్ముకోవడం వల్లనే ఉద్యోగాలు రాలే
- ప్రభుత్వ పాఠశాలల పనితీరు మెరుగు పర్చేలా చర్యలు
- డీఎస్సీ నియాక పత్రాల అందచేతలో సీఎం రేవంత్

హైదరాబాద్,
సమర్థులైన పౌరులను తీర్చిదిద్దే బాధ్యత కొత్తగా ఉద్యోగాల్లో చేరుతున్న టీచర్లపైనే ఉందని, పాఠశాలలు అందుకు వేదిక కావాలని సిఎం రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. మీకు వచ్చిన ఈ బాధ్యతను సమర్థంగా ఉపయోగించి సమాజానికి మంచి పౌరులను అందించాలన్నారు. -మిగతా 3 లో








## నేడు నగరంలో సద్దుల
### బతుకమ్మ వేడుకలు

- భారీగా ఏర్పాట్లు చేసిన రాష్ట్ర ప్రభుత్వం
- ట్రాఫిక్ ఆంక్షలు విధించిన నగర పోలీసులు

హైదరాబాద్,
నగరంలో సద్దుల బతుకమ్మ వేడుకలను వైభవంగా నిర్వహించాని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు ఏర్పాట్లు చేసింది. గురువారం -మిగతా 3 లో

## కాంగ్రెస్‌వన్నీ
# విభజన రాజకీయాలు

- హర్యానా ఫలితాలపై వక్రభాష్యాలు
- హిందువులను విభజించాలని చూస్తోంది
- ముస్లింలను కేవలం ఓటు బ్యాంకు కోసమే వాడుకుంటున్నారు
- మండిపడ్డ ప్రధాని మోడీ



ముంబయి
సమాజంలో కాంగ్రెస్ విష బీజాలు నాటుతూ.. హిందువులను విభజించాలని చూస్తోందని ప్రధాని నరేంద్ర మోదీ కాంగ్రెస్ పార్టీపై -మిగతా 3 లో



## కొలువుల కోసమే
## ప్రత్యేక తెలంగాణ పోరాటం

- దానినే విస్మరించిన గత ప్రభుత్వం
- డీఎస్సీని అడ్డుకునేందుకు అనేక యత్నాలు
- ఎల్బీ స్టేడియం కార్యక్రమంలో భట్టి

హైదరాబాద్,
కొలువుల కోసమే ప్రత్యేక తెలంగాణ పోరాటం జరిగిందని.. అయినా, గత ప్రభుత్వం ఉద్యోగాల భర్తీపై ఎలాంటి చర్య తీసుకోలేదని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క విమర్శించారు. దశాబ్ద కాలం డీఎస్సీ గురించి ఆలోచన చేయలేదని ఆక్షేపించారు. పేదలకు నాణ్యమైన విద్య అందించా లనే తపనతోనే టీచర్ పోస్టులు భర్తీ చేసినట్లు తెలిపారు. పాఠశాలల్లో మౌలిక వసతులు మెరుగుపరిచేందుకు ప్రత్యేక చొరవ తీసుకున్నామన్నారు. ప్రతిపక్షం -మిగతా 3 లో



## 2028 డిసెంబర్ వరకు ఉచిత బియ్యం పంపిణీ

- ప్రధానమంత్రి గరీబ్ కల్యాణ్ అన్నయోజన కింద ఫోర్టిఫైడ్ రైస్
- లోథాల్‌లో 'నేషనల్ మారిటైమ్ హెరిటేజ్ కాంప్లెక్స్' అభివృద్ధి
- కేంద్ర కేబినేట్ కీలక నిర్ణయం

న్యూఢిల్లీ,
పేదల కోసం కేంద్ర ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. ఢిల్లీలో సమావేశమైన కేంద్ర మంత్రి వర్గం -మిగతా 3 లో




## ఎస్సీ వర్గీకరణ అమలుకు నిర్ణయం
### ఏకసభ్య కమిషన్ ఏర్పాటుకు సీఎం ఆదేశం

హైదరాబాద్,
తెలంగాణలో ఎస్సీ వర్గీకరణ అమలు కోసం 60 రోజుల్లో నివేదిక ఇచ్చేలా ఏకసభ్య కమిషన్ ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఆ నివేదిక వచ్చాకే కొత్త ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వాలని నిర్ణయించారు. 2011 జనాభా లెక్కలను ప్రాతిపదికగా తీసుకోవాలని సీఎం సూచించారు. 24గంటల్లో -మిగతా 3 లో

## పండగ పండగా లేకుండా పోయింది

- యూపిలోనే అనుకుంటే..తెలంగాణలోనూ బుల్డోజర్లు
- రేవంత్ సర్కార్‌పై కేటీఆర్ విమర్శలు

హైదరాబాద్,
రాష్ట్రంలో బతుకమ్మ బతుకమ్మ లాగా లేదు.. దసరా దసరా లాగా లేదు.. ఈ పండుగల వేళ బుల్డోజర్లతో భయానక వాతావరణం సృష్టించారని రేవంత్ రెడ్డి సర్కార్‌పై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిప్పులు చెరిగారు. కాంగ్రెస్ సీనియర్ లీడర్ మహమ్మద్ అలావుద్దీన్ పటేల్ సహా ఆయన అనుచరులు తెలంగాణ భవన్‌లో కేటీఆర్ సమక్షంలో గులాబీ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రజలందరికీ బతుకమ్మ, దసరా శుభాకాంక్షలు. ఇప్పుడు కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉంటే ఇప్పటికే రైతుల ఖాతాల్లోకి పైసలు, ఆడబిడ్డలకు -మిగతా 3 లో



# ఒడిదుడుకుల్లో అంతర్జాతీయ మార్కెట్లు


## స్వల్పంగా తగ్గిన బంగారం రేట్లు



న్యూఢిల్లీ
అంతర్జాతీయ ప్రభావంతో బులియన్ మార్కెట్‌పై తీవ్ర ప్రభావం పడుతోంది. దీని ప్రభావంతో మొన్నటి వరకు భారీ స్థాయిలో ఒడిదుడుకులకు గురైన ప్రపంచంవ్యాప్తంగా ఎఫెక్ట్ పడుతోంది. మార్కెట్‌లు ఒడిదుడుకులు ఎదుర్కొంటున్న మార్కెట్ ఇప్పుడు కాస్త స్థిమితపడింది. ప్రస్తుతం ఔన్స్ బంగారం ధర 2,654 డాలర్ల వద్ద కొనసాగుతోంది. మన దేశంలో ఈ రోజు 10 గ్రాముల స్వచ్ఛమైన పసిడి (24 క్యారెట్లు) ధర 760 రూపాయలు, ఆర్నమెంట్ గోల్డ్ (22 క్యారెట్లు) ధర 700 రూపాయలు, 18 క్యారెట్లు రెట్ల బంగారం రేటు 570 రూపాయల చొప్పున తగ్గింది. వెండి రేటు 2000రూపాయలు తగ్గింది.
హైదరాబాద్ మార్కెట్‌లో 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర 76,690 వద్దకు; 22 క్యారెట్ల బంగారం ధర 70,300 వద్దకు; 18 క్యారెట్ల బంగారం ధర 57,520 వద్దకు చేరింది. కిలో వెండి ధర హైదరాబాద్ మార్కెట్‌లో 1,00,000 గా ఉంది. ఏపీ, తెలంగాణవ్యాప్తంగా ఇదే ధర అమల్లో ఉంది.విజయవాడలో10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర 76,690 వద్దకు; 22 క్యారెట్ల ఆర్నమెంటు బంగారం ధర ? 70,300 వద్దకు; 18 క్యారెట్ల బంగారం ధర 57,520 వద్దకు చేరింది. ఇక్కడ కిలో వెండి ధర 1,00,000 గా ఉంది. విశాఖపట్నం మార్కెట్‌లో బంగారం, వెండికి విజయవాడ రేటే అమలవుతోంది.

# కాశ్మీర్‌లో ఉగ్రవాదుల ఘాతుకం

## కిడ్నాప్ చేసిన జవాన్లలో ఒకరి హతం



శ్రీనగర్
అనంత్‌నాగ్ జిల్లాలో ఇద్దరు ఆర్మీ జవాన్లను ఉగ్రవాదులు మంగళవారం కిడ్నాప్ చేశారు. భద్రతా దళాలు కిడ్నాప్ అయిన ఆర్మీ జవాన్ల కోసం సెర్చ్ ఆపరేషన్ చేపట్టాయి. కిడ్నాప్‌కు గురైన ఇద్దరు జవాన్లలో అహ్మద్ భట్ అనే జవాన్ ఉగ్రవాదుల నుంచి తప్పించుకున్నారు. బుధవారం సెర్చ్ ఆపరేషన్‌లో అనంత్‌నాగ్ జిల్లాలోని ఉత్రాసులోని సాంగ్లాన్ అడవి ప్రాంతంలో భద్రతా దళాలకు బుల్లెట్ గాయాలతో అహ్మద్ భట్ కనిపించారు. దీంతో ఈ జవాన్‌ని వెంటనే చికిత్స కోసం భద్రతా సిబ్బంది ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్య పరిస్థితి నిలకడగానే ఉందని ఆర్మీ అధికారి తెలిపారు. కిడ్నాప్‌కు గురైన మరో జవాన్ మృతి చెందారు. మృతి చెందిన జవాను శరీరంపై బుల్లెట్ గాయాలు ఉన్నట్లు తెలిసింది. ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది. ఇటీవ్గా, ఉగ్రవాదులను మట్టుబెట్టే ప్రయత్నంలో భాగంగా భారత ఆర్మీ జమ్మూ కాశ్మీర్ పోలీసులు, కజ్వాన్ అటవీ ప్రాంతంలో కెకర్నాగ్‌లో అక్టోబర్ 8వ తేదీన సెర్చ్ ఆపరేషన్స్ చేపట్టాయని శ్రీనగర్ చెందిన చినార్ ఆర్మీ బృందం ఎక్స్‌లో పోస్టు చేసింది. ఈ ఆపరేషన్‌లో ఉగ్రవాదులు ఇద్దరు జవాన్లను కిడ్నాప్ చేశారని ఆర్మీ తెలిపింది.

# ఎన్నికల హామీలను ఎగ్గొట్టిన కాంగ్రెస్

## -హామీలకు పైసలు లేకున్నా మూసీ ముచ్చటేందో
## -రేవంత్ సర్కార్‌పై కెటిఆర్ విమర్శలు



హైదరాబాద్,
అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు పైసలు లేవంట.. కానీ మూసీ ప్రక్షాళన కోసం రూ. లక్షా 50 వేల కోట్లు ఖర్చు చేస్తాడంట.. అని రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. కాంగ్రెస్ సీనియర్ లీడర్ మహమ్మద్ అలావుద్దీన్ పటేల్ సహా ఆయన అనుచరులు తెలంగాణ భవన్‌లో కేటీఆర్ సమక్షంలో గులాబీ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. కేసీఆర్ జాబ్ పోగొట్టండి. మీకు ఏడాది లో 2 లక్షల ఉద్యోగాలంటూ రాహుల్ గాంధీ అశోక్ నగర్‌కు వచ్చి ఇది నా గ్యారంటీ అని హామీ ఇచ్చాడు. కానీ రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డికి తప్ప తెలంగాణ యువతకు ఉద్యోగాలు రాలేదని కేటీఆర్ తెలిపారు. మహిళలకు రూ. 2500 ఇస్తా అన్నాడు. కోటి 60 లక్షల మంది మహిళలు రూ. 2500ల కోసం వేచి చూస్తున్నారు. వృద్ధులకు రూ. 4 వేలు అన్నాడు. ఇంట్లో ఇద్దరికీ పింఛన్ అన్నాడు. ఒక్కరికన్నా వచ్చిందా? అంటే లేనే లేదు. ఉన్న రైతు బంధు, ఉన్న పింఛన్ కూడా వస్తలేదు. వాళ్లు 420 హామీలు ఇచ్చారు. ఇప్పుడు ఏమైనయ్ అంటే సమాధానం చెబుతలేదు. కళ్యాణ లక్ష్మి పేరుతో తులం బంగారం ఇస్తా అన్నాడు. తులం ఇనుము కూడా ఇవ్వడని కేటీఆర్ విమర్శించారు. సంక్షేమ పథకాల కోసం పైసలు ఇస్తే మీరు కమీషన్‌లు ఇవ్వరు కదా? అదే మూసీ ప్రాజెక్ట్ అయితే లక్షా కోట్లు మింగొచ్చు. రాహుల్

# మా తొలి ప్రాధాన్యం కాశ్మీర్‌కు రాష్ట్ర హోదానే

## -అధికారం చేపట్టగానే దీనిపైనే తీర్మానిస్తాం
## -కాబోయే సిఎం ఒమర్ అబ్దుల్లా ప్రకటన



శ్రీనగర్,
జమ్మూకశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీ గెలుపు అనంతరం సీఎంగా ఒమర్ అబ్దుల్లా బాధ్యతలు చేపడతారని నేషనల్ కాన్ఫరెన్స్ అధినేత ఫరూక్ అబ్దుల్లా ప్రకటించిన విషయం తెలిసిందే. ఈనేపథ్యంలో పార్టీ ఉపాధ్యక్షుడు ఒమర్ అబ్దుల్లా మాట్లాడుతూ.. జమ్మూకశ్మీర్‌లో ప్రభుత్వం ఏర్పాటైన వెంటనే జమ్మూ-కశ్మీర్‌కు రాష్ట్ర హోదా ఇవ్వాలనే తీర్మానాన్ని ప్రధానికి సమర్పిస్తామన్నారు. నియోజకవర్గాల పునర్విభజన, ఎన్నికలు, రాష్ట్ర హోదా వరుసగా ఉంటాయన్నారు. కొందరు నేతలు జమ్మూకశ్మీర్‌ను దిల్లీతో పోల్చడంపై ఆయన మండిపడ్డారు. కశ్మీర్‌ను దిల్లీతో పోల్చవద్దని..ఎందుకంటే దేశ రాజధానికి రాష్ట్ర హోదా ఇస్తామని ఎవరూ చెప్పలేదన్నారు. కానీ కశ్మీర్‌కు రాష్ట్ర హోదాను పునరుద్ధరిస్తామని ప్రధాని, హోంమంత్రి, భాజపా సీనియర్ మంత్రులు చెప్పారని పేర్కొన్నారు. 2019 వరకు జమ్మూకశ్మీర్ రాష్ట్రంగానే ఉందన్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. కశ్మీర్‌లో శాంతిని నెలకొల్పడం, అభివృద్ధికి బాటలు వేయడం కోసం రాష్ట్ర హోదా తప్పనిసరి అని పేర్కొన్నారు. కశ్మీర్‌లో ఉన్న రాజకీయ పార్టీలను భాజపా లక్ష్యంగా చేసుకొని.. బలహీనపరచడానికి ప్రయత్నించిందని దుయ్యబట్టారు. కానీ ఆ పార్టీ ఎత్తులు ఫలించలేదన్నారు. ముఖ్యమంత్రిగా తన పేరును తన తండ్రి ప్రకటించడంపై ఒమర్ అబ్దుల్లా స్పందిస్తూ.. నేషనల్ కాన్ఫరెన్స్ శాసనసభా పక్ష సమావేశం అనంతరం మిత్రపక్షాలతో చర్చలు జరిపి ఈవిషయంపై నిర్ణయం తీసుకుంటామన్నారు. జమ్మూకశ్మీర్‌లో ఆర్టికల్ 370ని రద్దు చేయడంతో 2019లో ప్రత్యేక ప్రతిపత్తి హోదాను కోల్పోయింది. దీంతోపాటు ఆ రాష్ట్రం రెండు కేంద్ర పాలిత ప్రాంతాలుగా మారిపోయింది. జమ్మూకశ్మీర్‌కు తిరిగి రాష్ట్ర హోదా కల్పించాలన్నది ఫరూక్ అబ్దుల్లా నేతృత్వంలోని నేషనల్ కాన్ఫరెన్స్ డిమాండ్ చేస్తోంది. ఒమర్ అబ్దుల్లా కూడా గత అయిదేళ్లుగా అందుకోసమే తీవ్రంగా శ్రమిస్తున్నారు. కేంద్ర పాలిత ప్రాంతంగా ఉన్నంతవరకూ జమ్మూకశ్మీర్ అసెంబ్లీలో అడుగుపెట్టబోనని అన్న ఒమర్.. యూటర్న్ తీసుకొని, అసెంబ్లీ ఎన్నికల్లో రెండు నియోజకవర్గాల నుంచి పోటీ చేసి విజయం సాధించారు. కశ్మీర్‌కు రాష్ట్ర హోదాను పునరుద్ధరించే వరకు తన ప్రయత్నాన్ని విరమించుకోనని పట్టుదలతో ఉన్నారు.

# ఎస్సీ వర్గీకరణ చేయకుండా డిఎస్సీ నియామకాలు

## -ప్రభుత్వ తీరుకు నిరసనగా ఎమ్మార్పీఎస్ ఆందోళన
## -ఇందిరాపార్క్ వద్ద మందకృష్ణను అడ్డుకున్న పోలీసులు



హైదరాబాద్,
డిఎస్సీలో ఎస్సీ రిజర్వేషన్లు అమలు చేయకపోవడాన్ని నిరసిస్తూ ఎమ్మార్పీఎస్ రాష్ట్రవ్యాప్తంగా బుధవారం ఆందోళన చేపట్టింది. ఈ క్రమంలో నగరంలో ఆందోళనకు దిగిన ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మందకృష్ణ మాదిగను పోలీసులు అరెస్ట్ చేశారు. ఎస్సీ వర్గీకరణను అమలు చేయకుండా డీఎస్సీ ద్వారా టీచర్ ఉద్యోగాల పోస్టులను భర్తీ చేయడాన్ని నిరసిస్తూ మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో బుధవారం ఇందిరాపార్క్ ధర్నా చౌక్ నుంచి మాదిగల నిరసన ప్రదర్శన చేపట్టారు. దీంతో ఈ నిరసనను పోలీసుల అడ్డుకున్నారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగతో పాటు, పలువురు ఎమ్మార్పీఎస్ నేతలను అదుపులోకి తీసుకున్నారు. ఈ క్రమంలో ఇందిరాపార్క్ వద్ద ఎమ్మార్పీఎస్ నేతలు, పోలీసులకు మధ్య వాగ్వివాదం తోపులాట ఉద్రిక్తతకు దారి తీసింది. ఇందిరాపార్క్ ధర్నాచౌక్ నుంచి లోయర్ ట్యాంక్ బండ్‌లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం వరకు నిర్వహించ తలపెట్టిన మాదిగల నిరసన ధర్నాను పోలీసులు అడ్డుకున్నారు. అరెస్ట్ చేసిన ఆందోళనకారులను నగరంలోని వివిధ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా మందకృష్ణ మాట్లాడుతూ.. ఇప్పటికైనా సీఎం రేవంత్ రెడ్డి స్పందించి మాదిగలకు డీఎస్సీ ద్వారా వచ్చే ఉద్యోగాలను కల్పించిన తర్వాతే నియామక పత్రాలు అందజేయాలని డిమాండ్ చేశారు. అలా కాకుండా ముందుగానే నియామక పత్రాలు అందజేయడం వల్ల మాదిగలు అన్యాయానికి గురయ్యే ప్రమాదం ఉందని ఆరోపించారు. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా చేపట్టే ఉద్యోగ నియామకాల్లో రిజర్వేషన్లు పాటించాలంటూ శాంతియుతంగా ర్యాలీ నిర్వహిస్తున్న ఎమ్మార్పీఎస్ నేతలను, కార్యకర్తలు ఉద్యమ కారులను అరెస్టు చేయడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను అమలు చేయలేదా అని ప్రశ్నించారు. అలాగే ర్యాలీలు నిర్వహిస్తున్న వారిని అడ్డుకొని అరెస్ట్ చేయడం దారుణమంటూ మందకృష్ణ మాదిగ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ చేయకుండానే ఉద్యోగాల భర్తీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వేగవంతం చేశారని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం నమ్మక ద్రోహం చేసిందని.. మాదిగలను నట్టేట ముంచుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మాదిగల పట్ల ఎనలేని ప్రేమ ఉన్నట్లు రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ఆచరించడం లేదని.. మాలల పక్షాన నిలుస్తున్నారన్నారు. రేవంత్ రెడ్డి మాలలకు కొమ్ము కాస్తూ మాదిగలకు ద్రోహం చేస్తున్నారని విమర్శించారు. అసెంబ్లీ ఎన్నికల్లో పీసీసీ చీఫ్‌గా మాదిగలకు తక్కువ సీట్లు ఇచ్చి.. మాలలకు ఎక్కువ టికెట్లు ఇచ్చారని మండిపడ్డారు. శాసనసభ ఎన్నికల్లో మాదిగలకు నాలుగు సీట్లు తగ్గడానికి కారణం రేవంత్ రెడ్డి అని ఆరోపించారు. అసెంబ్లీ సాక్షిగా ఎస్సీ వర్గీకరణను తొలుత దేశంలో అమలు చేసే రాష్ట్రంగా తెలంగాణ నిలుస్తుందని చెప్పారని గుర్తుచేశారు. సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చిన అర్ధ గంటకే రేవంత్ రెడ్డి ప్రకటించారన్నారు. నోటిఫికేషన్ ఇచ్చిన ఉద్యోగాలకు కూడా ఎస్సీ వర్గీకరణ అమలు చేస్తామని చెప్పారని తెలిపారు. అయితే రెండు నెలలు కాకముందే రేవంత్ రెడ్డి మాదిగలకు వెన్నుపోటు పొడిచారని మందకృష్ణ విరుచుకుపడ్డారు.

# దసరా బస్సుల్లో ప్రత్యేక చార్జీలు

## -వెల్లడించిన ఆర్టీసీ ఎండి సజ్జన్నార్



హైదరాబాద్,
పండుగ వేళ ప్రయాణికులకు టీజీఎస్ఆర్టీసీ యాజమాన్యం షాకింగ్ న్యూస్ చెప్పింది. దసరా వేళ స్పెషల్ బస్సుల పేరుతో ప్రయాణికుల జేబులకు చిల్లు పెట్టేందుకు సిద్ధమైంది. దసరా రద్దీ దృష్ట్యా స్పెషల్ బస్సులు నడుపుతున్నామని ప్రకటించిన ఆర్టీసీ.. ఆ బస్సుల్లో ప్రత్యేక ఛార్జీలు ఉంటాయని స్పష్టం చేసింది. దసరా రద్దీ నేపథ్యంలో ప్రత్యేకంగా 6,300 బస్సులు నడుపుతున్నామని ఆర్టీసీ ఎంపీ సజ్జనార్ ప్రకటించారు. అలాగే మహాలక్ష్మి స్కీమ్ కింద మరో 600 బస్సులను అదనంగా నడిపిస్తున్నామన్నారు. అయితే స్పెషల్ బస్సుల్లో అదనపు ఛార్జీలు ఉంటాయని సజ్జనార్ స్పష్టం చేశారు. రిటర్న్ జర్నీలో ఖాళీగా బస్సులు రావాల్సి ఉంటుందని.. అందుకే కొంత ఛార్జీలు పెంచడం జరిగిందని సజ్జనార్ వివరించారు.ఇప్పటికే కొన్ని బస్సులు నడుస్తున్నాయని.. గురువారం నుంచి మొత్తం బస్సులను నడిపిస్తామని ఆర్టీసీ ఎండీ సజ్జనార్ తెలిపారు. ఈ నెల 14వ తేదీ వరకు ఈ స్పెషల్ బస్సులు అందుబాటులో ఉంటాయని చెప్పారు. అయితే, మహాలక్ష్మి పథకంలో భాగంగా ఫ్రీ జర్నీ చేసే మహిళలు తప్పకుండా తమ ఆధార్ కార్డు చూపించాలని స్పష్టం చేశారు. కార్డు చూపించకుండా ఆర్టీసీ సిబ్బందితో వాగ్వాదానికి దిగొద్దని కోరారు. దసరా సందర్భంగా నగరంలోని ప్రజలు తమ తమ సొంతూళ్లకు పయనం అవుతున్నారు. ఇప్పటికే స్కూకు ,, కాలేజీలకు హాలిడేస్ ప్రకటించింది తెలంగాణ ప్రభుత్వం. దీంతో హైదరాబాద్‌లో హాస్టళ్లలో ఉండి చదువుకునే కాలేజీ విద్యార్థులంతా ఊరు బాట పట్టారు. పెద్దలు సైతం తమ తమ సొంతూళ్లకు పయనమవుతుండటంతో ఆర్టీసీ బస్టాండ్‌లన్నీ ప్రయాణికులతో కిటకిటలాడు తున్నాయి. బస్సుల్లో విపరీతమైన రద్దీ ఉంటుంది. ఇప్పటికే ప్రయాణికులకు సరిపడా బస్సులు లేవని ప్రయాణికులు ఆందోళనకు గురవుతున్నారు. మరో రెండు రోజులు పోతే.. ప్రయాణికుల రద్దీ మరింత పెరిగే అవకాశం ఉంది. దీనిని దృష్టిలో ఉంచుకుని.. మరిన్ని బస్సులను నడపాలని ఆర్టీసీ యాజమాన్యానికి ప్రయాణికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# 30 మేకలను దొంగిలించిన దొంగలు

## -కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు

జనగామ, తెలంగాణలో దసరా పండగ అంటేనే మందు, మాంసంతో ఎంజాయ్ చేస్తారు. అందరి ఇళ్లలో పండగ రోజు మటన్, మద్యం లేకుండా ఉండదు. పండగ కోసం అప్పు చేసి మరీ.. కొనుకుంటారు. ఇదిలా ఉంటే.. మార్కెట్‌లో ఈ సమయంలో మేకలకు, గొర్రెలకు డిమాండ్ ఎక్కువ. ఒక్కో మేక, గొర్రె మామలు సమయం కన్నా.. వెయ్యి రెండు వేలు ఎక్కువనే పలుకుతుంది. ఎంత డిమాండ్ ఉన్నా.. కొనకుండా మాత్రం ఉండరు. అమ్మకందారులైతే.. పండగ సీజన్ అదునుగా చూసి ఎక్కువ ధరకు అమ్ముతుంటారు. ఏదో విధంగా అయితే.. దసరా పండగ రోజు మాత్రం ఇంట్లో మటన్ కర్రీ ఉండాల్సిందే.. జనగామ జిల్లాలో దొంగలు హల్చల్ చేశారు. జిల్లా కేంద్రంలోని బీరప్ప గడ్డలో కెమిడి లక్ష్మయ్యకు చెందిన 30 మేకలను గుట్టుచప్పుడు కాకుండా కొట్టం నుండి అర్ధరాత్రి గుర్తు తెలియని దొంగలు ఎత్తుకెళ్లారు. పండగ సమయంలో జిల్లాలో మేకల దొంగతనం కలకలం రేపుతున్నాయి. ఈ ఘటనపై బాధితుడు లక్ష్మయ్య పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు చేశాడు. సుమారు నాలుగు లక్షల రూపాయల వరకు వాటి విలువ ఉంటుందని ఆవేదన చెందుతున్నాడు. కాగా.. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు.. దొంగలను వెతికే పనిలో ఉన్నారు.

www.prajaswecha.com ప్రజా స్వేచ్ఛ PRAJA SWECHA

# సమాజానికి సమర్థులైన పౌరులను అందించండి

(మొదటి తరువాయి)

కెసిఆర్ ఇంట్లో ఉద్యోగాలు ఊడగొట్టడం వల్లనే ఇవాళ తెలంగాణలో కొలువుల జాతర సాగుతోందన్నారు. డీఎస్సీ విజేతలను చూస్తే దసరా పండుగ ముందే వచ్చినట్లు అనిపిస్తోందని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. టీచర్లే తెలంగాణ వారధులు.. నిర్మాతలని, పేద విద్యార్థులను ఉత్తమంగా తీర్చిదిద్దే బాధ్యత వారిపైనే ఉందని తెలిపారు. హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో డీఎస్సీ విజేతలకు ఉద్యోగ నియామక పత్రాలను సిఎం రేవంత్ స్వయంగా అందజేసారు. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్ మాట్లాడుతూ కొత్త టీచర్లకు కీలక సూచనలు చేశారు. తెలంగాణలో 30వేల పాఠశాలలు ఉంటే.. 24లక్షల మంది విద్యార్థులు చదువుతున్నారు. ప్రైవేటు యాజమాన్యంలో 10 వేల పాఠశాలలు ఉంటే 34లక్షల మంది విద్యార్థులు చదువుతున్నారు. ప్రైవేటులో మీకంటే ఎక్కువ చదువుకున్నవారు, మీకన్నా గొప్ప వ్యక్తులు, అనుభవం ఉన్నవారు బోధిస్తున్నారా? అని ప్రశ్నించారు. ప్రభుత్వ బడికి వెళ్లడమంటేనే గ్రామాల్లో సైతం నామోషీగా భావిస్తున్నారు. ఉపాధి హామీ కూలికి పోయిన వారు కూడా తాము తిన్నా తినకపోయినా, పుస్తెలు అమ్మి అయినా తమ పిల్లలను ప్రైవేటు బడి, కాన్వెంట్‌కు పంపాలనుకుంటున్నారు. ప్రభుత్వ పాఠశాలకు పంపాలంటే.. ఎందుకు ఇబ్బందిపడుతున్నారో ఆలోచించండి. మీకు ఏ సమస్య ఉన్నా పరిష్కరించే బాధ్యత నేను తీసుకుంటా.. కానీ, విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దేందుకు మీరు కృషిచేయండని సూచించారు. నిరుపేదలు బంగారం అమ్మి ప్రైవేటు పాఠశాలలకు పిల్లల్ని పంపే పరిస్థితి మారాలని సీఎం రేవంత్ రెడ్డి ఆకాంక్షించారు. కొత్తగా నియమితులైన ప్రభుత్వ ఉపాధ్యాయులే ఈ పరిస్థితికి కారణాలను అన్వేషించాలన్నారు. తెలంగాణ బిడ్డలకు నాణ్యమైన విద్యనందించడంతో పాటు వారిని భవిష్యత్తులో డాక్టర్లుగా, లాయర్లు, ఇంజినీర్లు, సైంటిస్టులు, ఐఏఎస్, ఐపీఎస్‌లు, ప్రజాప్రతినిధులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత మీదే. నేను ప్రభుత్వ బడిలో చదువుకున్నా.. సీఎం అయ్యాను. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, కేశవరావు, కోదండరాం వంటి ఎందరో ప్రభుత్వ బడిలోనే చదివారు. కార్పొరేట్ బడిలో చదువుకోలేదు. మీలాంటి టీచర్లు చెప్పిన చదువుతోనే ఈ స్థాయికి వచ్చాం. జాతి నిర్మాతలను తీర్చిదిద్దిన క్షేత్రం ప్రభుత్వ బడి. స్కూళ్లలో అన్ని వసతులూ కల్పించేందుకు కృషిచేస్తున్నాం. అన్ని నియోజకవర్గాల్లో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లు ప్రారంభిస్తున్నాం. ఈ నెల 11న ఇంటిగ్రేటెడ్ స్కూళ్లకు శ్రీకారం చుడుతున్నాం. విద్యకు బ్జడెట్‌లో రూ.25వేల కోట్లు కేటాయించాం. ఐటీఐలను అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లుగా ఆధునీకరిస్తున్నాం అని అన్నారు. ప్రత్యేక తెలంగాణ కోసం నిరుద్యోగులు ఆత్మబలిదానాలు చేసుకున్నారు. రెండుసార్లు కోరి కొలువి దెయ్యాన్ని తెచ్చుకున్నట్లుగా బీఆర్ఎస్‌కు అధికారం ఇచ్చాం. ప్రత్యేక తెలంగాణలో ఉద్యోగాలు భర్తీ అవుతాయని అందరూ ఆశించినా.. తెలంగాణ వచ్చిన మూడేళ్లకు డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చారు. గతంలో నోటిఫికేషన్ ఇచ్చిన రెండేళ్లకు నియామక ప్రక్రియ పూర్తి చేశారు. గత ప్రభుత్వం నిరుద్యోగుల సమస్యలు తీర్చలేదు. యువతకు ఉద్యోగాలు రావాలంటే.. కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు, కవిత ఉద్యోగాలు ఊడాలని గతంలో చెప్పాను. కాంగ్రెస్ ప్రభుత్వం రావాలని నిరుద్యోగులు బాధ్యత తీసుకున్నారు. 90 రోజుల్లో 30వేల కొలువులు భర్తీ చేసి నియామక పత్రాలు అందజేశాం. 65 రోజుల్లో డీఎస్సీ నియామక ప్రక్రియ పూర్తి చేశాం అని వివరించారు. రాష్ట్ర పునర్నిర్మాణంలో ప్రభుత్వ బడుల పాత్ర కీలకం. డీఎస్సీ నోటిఫికేషన్ అడ్డుకోవాలని కొరివి దెయ్యాలు యత్నించాయి. కేసులు వేసి డీఎస్సీ నోటిఫికేషన్ అడ్డుకోవడానికి కుట్రలు చేశారు. రాష్ట్ర పునర్నిర్మాణంలో భవిష్యత్తు తరాలకు టీచర్లు ఆదర్శంగా మారబోతున్నారు. డీఎస్సీ విజేతల సంతోషాన్ని చూసి కొందరు కళ్లల్లో కారం పెట్టుకొంటారు. ఎంపీగా కవిత ఓడిపోగానే కేసీఆర్ ఎమ్మెల్సీ పదవి ఇచ్చారు. పేదల గురించి ఆలోచించలేదు గానీ.. కుమార్తెకు మాత్రం 6 నెలల్లో ఎమ్మెల్సీ పదవి ఇచ్చారు. నాలుగు కోట్ల జనాభా ఉన్న దక్షిణ కొరియాకు ఒలింపిక్స్‌లో 32 పతకాలు వస్తే.. 140 కోట్ల జనాభా ఉన్న భారత్‌కు ఆ తరహాలో ఒలింపిక్స్‌లో ఎందుకు పతకాలు రాలేదు? తెలంగాణ యువత మత్తుకు బానిసలయ్యారు. వ్యసనాలకు బానిసలై.. యువత తప్పుదోవ పడుతున్నారు. 2028 ఒలింపిక్స్‌లో తెలంగాణ అ÷-లథెట్లకు బంగారు పతకాలు రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీతక్క, పొన్నం ప్రభాకర్, సిఎస్ శాంతికుమారి, ఆచార్య కోదండరామ్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్-1 మెయిన్స్ షెడ్యూల్ విడుదల

(మొదటి తరువాయి)

మధ్యాహ్నం1.30 తర్వాత అభ్యర్థులను పరీక్షా కేంద్రంలోకి ఎట్టిపరిస్థితుల్లోనూ అనుమతించరు. గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలకు సంబంధించిన హాల్‌టికెట్లను అక్టోబరు 14 నుంచి వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచనున్నారు. అభ్యర్థులు హాల్‌టికెట్‌లో పొందుపరిచిన అన్ని నిబంధనలు తప్పనిసరిగా పాటించాల్సి ఉంటుంది. రాష్ట్రంలో 563 గ్రూప్-1 పోస్టుల భర్తీకి 4.03 లక్షల మంది అభ్యర్థులు దరఖాస్తులు చేసుకున్నారు. జూన్ 9న గ్రూప్ 1 ప్రిలిమ్స్ పరీక్షను నిర్వహించిన సంగతి తెలిసిందే. ఈ ఎగ్జామ్ కు మొత్తం 3.02 లక్షల మందికిపైగా అభ్యర్థులు హాజరయ్యారు. ఈ పరీక్ష ఫలితాలను జులై 7న విడుదల చేశారు. ఇందులో 31,382 మంది అభ్యర్థులు గ్రూప్-1 మెయిన్స్‌కు అర్హత సాధించారు. వీరికి అక్టోబరు 21 నుంచి మెయిన్స్ పరీక్షలు నిర్వహించనున్నారు. గ్రూప్-1 మెయిన్స్‌లో మొత్తం 6 పేపర్లు ఉంటాయి. ప్రతీ పేపర్‌ను 150 మార్కులకు నిర్వహిస్తారు. పరీక్ష సమయం 3 గంటలు. మెయిన్ పరీక్షలను ప్రతీ రోజు మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5.30 వరకు నిర్వహిస్తారు. మెయిన్ పరీక్షలో జనరల్ ఇంగ్లిష్ తప్ప మిగిలిన పేపర్లను అభ్యర్థులు ఎంచుకున్న భాషల్లో రాయాలి. గ్రూప్-1 మెయిన్స్ లో మొత్తం 06 పేపర్లు ఉంటాయి. వీటిని అభ్యర్థి ముందుగా ఎంచుకున్న మాధ్యమంలోనే రాయాల్సి ఉంటుంది. పేపర్‌లో కొంత భాగాన్ని ఇతర భాషలో రాయడానికి అభ్యర్థికి అనుమతి లేదు.

## నేడు నగరంలో సద్దుల బతుకమ్మ వేడుకలు

(మొదటి తరువాయి)

సాయంత్రం ట్యాంక్‌బండ్‌పై సద్దుల బతుకమ్మ వేడుకలను నిర్వహించనున్నారు. బాణాసంచా కాల్పులు, లేజర్ షోలు ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయి. ఈ సందర్భంగా గురువారం నాడు నగరంలో ట్రాఫిక్ ఆంక్షలు ఉంటాయని హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు వెల్లడించారు. బతుకమ్మ ఉత్సవాల నేపథ్యంలో అమరవీరుల స్మారకస్థూపం నుంచి అప్పర్ ట్యాంక్ బండ్‌లోని బతుకమ్మ ఘాట్ వరకూ ట్రాఫిక్ ఆంక్షలు ఉంటాయని ఓ ప్రకటనలో వెల్లడించారు. గురువారం రోజు సాయంత్రం 4గంటల నుంచి రాత్రి 11గంటల వరకూ ఆంక్షలు అమలులో ఉంటాయని చెప్పారు. ఈ ప్రాంతాల గుండా వెళ్లే ప్రయాణికులు ఇతర మార్గాలను చూసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆంక్షలు ఉన్న ప్రాంతాలు, దారి మళ్లింపు గురించి వెల్లడించారు. ఇక్బాల్ మినార్ నుంచి అప్పర్ ట్యాంక్ బండ్ వైపు వచ్చే వాహనాలను తెలుగు తల్లి వైపు మళ్లించనున్నారు. రాణిగంజ్ నుంచి ఖుఔఖీ మార్గ్ వైపు వచ్చే వాహనదారులను నల్లగుట్ట క్రాస్ రోడ్ వద్ద మినిస్టర్ రోడ్ వైపునకు మళ్లిస్తారు. మినిస్టర్ రోడ్ నుంచి నెలకెస్ రోడ్ వైపు వచ్చే వారిని నల్లగుట్ట క్రాస్ రోడ్ వద్ద రాణిగంజ్ వైపు మళ్లిస్తారు. లిబర్టీ నుంచి ఎగువ ట్యాంక్ బండ్ వైపు వచ్చే ట్రాఫిక్‌ను పాత అంబేద్కర్ విగ్రహం వద్ద ఇక్బాల్ మినార్ వైపు మళ్లిస్తారు. సికింద్రాబాద్ నుంచి అప్పర్ ట్యాంక్ బండ్ వైపు వచ్చే ట్రాఫిక్‌ను కర్బలా మైదాన్ వద్ద బైబిల్ హౌస్ వైపునకు మళ్లిస్తారు. ధోబీ ఘాట్ నుంచి చిల్డ్రన్స్ పార్క్/అప్పర్ ట్యాంక్ బండ్ వైపు వచ్చే వారిని డీబీఆర్ మిల్స్ వద్ద కవాడిగూడ క్రాస్ రోడ్ వైపునకు పంపిస్తారు. డీబీఆర్ మిల్స్ నుంచి వచ్చే ప్రయాణికులను కవాడిగూడ క్రాస్ రోడ్ వద్ద జబ్బార్ కాంప్లెక్స్, సీజీవో టవర్స్ వైపు మళ్లించనున్నారు. సెయిలింగ్ క్లబ్ వైపు వెళ్లాలనుకునే సీజీవో టవర్స్ నుంచి వచ్చే వాహనదారులను కవాడిగూడ క్రాస్ రోడ్ వద్ద డీబీఆర్ మిల్స్, జబ్బార్ కాంప్లెక్స్ వైపు మళ్లిస్తారు. . దయచేసి గురువారం జరిగే వేడుకలకు వాహనదారులు, ప్రయాణికులు సహకరించాలని నగర ట్రాఫిక్ పోలీసులు విజ్ఞప్తి చేశారు.

# కాంగ్రెస్‌వన్నీ విభజన రాజకీయాలు

(మొదటి తరువాయి)

విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ తీరును విమర్శిస్తూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ముస్లింలను కేవలం ఓటు బ్యాంకు కోసమే వాడుకుంటున్నా రని దుయ్యబట్టారు. హరియాణా ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ విజయాన్ని ప్రస్తావిస్తూ, అక్కడ కాంగ్రెస్ చేసిన కుట్రలన్నీ విఫలమయ్యాయని అన్నారు. మహారాష్ట్రలో రూ.7,600 కోట్ల విలువైన వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రధాని శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ప్రజలనుద్దేశించి మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. హరియాణా ఎన్నికల్లో భాజపా చారిత్రాత్మక విజయం దేశ ప్రజల ఆలోచనను తెలియజేస్తోందని అన్నారు. రాష్ట్రంలో ఉన్న ఆదివాసీలు, ఇతర వెనుకబడిన తరగతులు, దళితులు భాజపాకు అండగా నిలిచారని పేర్కొన్నారు. కాంగ్రెస్ తమ రిజర్వేషన్లను లాక్కొని తమను ఓటు బ్యాంకుగా వాడుకుంటోందని దళితులు గ్రహించారు. దేశంలోని రైతులను కూడా కాంగ్రెస్ తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేసింది. కానీ, తమకు కనీస మద్దతు ధర(ఎంఎస్‌పీ) ఎవరు ఇచ్చారో హరియాణా రైతులకు తెలుసు కాబట్టే వారు భాజపాను గెలిపించారు. ప్రజలు కాంగ్రెస్‌కు సరైన గుణపాఠం చెప్పారని మోదీ అన్నారు. హరియాణాలో కాంగ్రెస్ అధికారంలోకి రావాలనే ఉద్దేశంతో ప్రజల్లో తమను తప్పుగా చూపించడానికి ఎన్నో కథనాలు రచించి.. ద్వేషపూరిత రాజకీయాలకు పాల్పడిందని ఆరోపించారు. సమాజాన్ని నాశనం చేయడానికి పూనుకున్న ఈ శక్తులన్నింటికీ రాబోయే ఎన్నికల్లో మహారాష్ట్ర ప్రజలు తగిన సమాధానం ఇస్తారని భావిస్తున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే ప్రజలు భాజపా-మహాయుతి ప్రభుత్వానికి ఓటు వేయాలని కోరారు. అయితే ప్రధాని నరేంద్ర మోదీ వ్యాఖ్యలను కాంగ్రెస్ నేత పవన్ ఖేడా ఖండించారు. ప్రధాని రాజకీయ ప్రసంగాల కోసం ప్రభుత్వ కార్యక్రమాలను ఎందుకు ఉపయోగించుకుంటున్నారని ప్రశ్నించారు. ఇలాంటి ప్రసంగాల కోసం ప్రజల డబ్బును దుర్వినియోగం చేయకుండా భాజపా సొంత సొమ్ముతో వేదికలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.

## కొలువుల కోసమే ప్రత్యేక తెలంగాణ పోరాటం

(మొదటి తరువాయి)

డీఎస్సీపై ఎన్ని కుటిల ప్రయత్నాలు చేసినా, ఆటంకాలు సృష్టించినా అనుకున్న సమయానికి డీఎస్సీ ప్రక్రియను పూర్తి చేశామన్నారు. హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో టీచర్లకు ఉద్యోగ నియామక పత్రాలు అందజేత కార్యక్రమంలో భట్టి మాట్లాడారు. ఏళ్ల తరబడి పదోన్నతులు, బదిలీల్లేక టీచర్లు ఇబ్బందులు పడ్డారు. మా ప్రభుత్వం రాగానే టీచర్ల పదోన్నతులు, బదిలీలు పూర్తి చేసింది. డీఎస్సీపై ప్రతిపక్షం చాలా కుటిల ప్రయత్నాలు చేసింది. అయినా.. డీఎస్సీ ప్రక్రియ ఆగలేదని అన్నారు. మరోవైపు, రాష్ట్రంలో 10వేల మందికి పైగా అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేయనున్నారు. ఈ ఏడాది ఫిబ్రవరిలో 11,062 పోస్టుల భర్తీకి ప్రభుత్వం శ్రీకారం చుట్టిన విషయం తెలిసిందే. కేవలం ఏడు నెలల్లోనే మెగా డీఎస్సీ ప్రక్రియను రేవంత్ సర్కార్ పూర్తి చేసింది. డీఎస్సీ పరీక్షలకు 2.46లక్షల మంది అభ్యర్థులు హాజరయ్యారు. బ్యాక్‌లాగ్ పోస్టులు మిగిలిపోకుండా మొత్తం ప్రక్రియను ప్రభుత్వం పూర్తి చేసింది. మొత్తం 2,515 స్కూల్ అసిస్టెంట్లు, 685 భాషా పండితులు, 6277 ఎస్‌జీటీ, 145 పీఈటీ, 103 స్పెషల్ ఎడ్యుకేటర్ల పోస్టులు, 281 ఎస్జీటీ స్పెషల్ ఎడ్యుకేషన్ పోస్టులను భర్తీ చేశారు. అత్యధికంగా హైదరాబాద్ జిల్లా నుంచి 761మంది, అత్యల్పంగా పెద్దపల్లి జిల్లా నుంచి 82మందినియామక పత్రాలు అందుకోనున్నారు. కోర్టు కేసులు, ఇతర సమస్యలతో 1056 పోస్టుల భర్తీ ప్రక్రియ పెండింగ్‌లో ఉందని వివరించారు. తమ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు అమలు చేస్తున్నామని అన్నారు.

## ఎస్సీ వర్గీకరణ అమలుకు నిర్ణయం

(మొదటి తరువాయి)

ఆదేశించారు. నిర్ణీత గడువులోగా ఏకసభ్య కమిషన్ నివేదిక సమర్పించాలని సూచించారు. సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో ఎస్సీ వర్గీకరణపై గత కొంత కాలంగా రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. దీనిపై ఇప్పటికే మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నేతృత్వంలో క్యాబినెట్ సబ్ కమిటీని ఏర్పాటు చేసింది. వివిధ అంశాలపై చర్చించిన క్యాబినెట్ సబ్ కమిటీ.. నాలుగోసారి సమావేశమై ఎస్సీ వర్గీకరణ అమలు కోసం ఏకసభ్య న్యాయ కమిషన్‌ను ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి సిఫారసు చేసింది. ఈ నేపథ్యంలో బుధవారం సీఎం రేవంత్ రెడ్డి, క్యాబినెట్ సబ్ కమిటీ సభ్యులు, ఇతర అధికారులు సమావేశమై చర్చించి ఏకసభ్య కమిషన్ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పును అమలు చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. కేబినెట్ సబ్ కమిటీ సూచనల ఆధారంగా ముందుకు వెళ్లాలని ఆదేశించారు. ఎస్సీ వర్గీకరణపై 60 రోజుల్లో వన్ మెన్ కమిషన్ రిపోర్ట్ సమర్పించాలని సీఎం ఆదేశాలు జారీ చేశారు. వన్ మెన్ కమిషన్ రిపోర్ట్ సమర్పించాకే కొత్త ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.

## 2028 డిసెంబర్ వరకు ఉచిత బియ్యం పంపిణీ

(మొదటి తరువాయి)

ప్రధానమంత్రి గరీబ్ కల్యాణ్ అన్నయోజనతో పాటు ఇతర సంక్షేమ పథకాల కింద ఇక నుంచి ఫోర్టిఫైడ్ బియ్యాన్ని మాత్రమే పంపిణీ చేయాలని నిర్ణయించింది. గరీబ్ కల్యాణ్ యోజన పథకాన్ని 2028 డిసెంబర్ వరకు పొడిగించారు. అంటే అప్పటి వరకూ పేదలకు ఉచితంగా ఫోర్టిఫైడ్ బియ్యం సరఫరా చేస్తారు. కేంద్రం వందశాతం నిధులతో పోషకాహారం అందించేందుకు వీటిని సరఫరా చేయాలని నిర్ణయించారు. 75వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ప్రధాని నరేంద్ర దేశ ప్రజలందరికీ పౌష్టికాహార హామీ ఇచ్చారు. ఈ మేరకు ఈ నిర్ణయం తీసుకున్నారు. దేశవ్యాప్తంగా ఆహార భద్రతలో భాగంగా ఉచితంగా బియ్యం/ఆహారధాన్యాలు అందించేందుకు ఉద్దేశించిన ప్రధానమంత్రి గరీబ్ కల్యాణ్ అన్న యోజనతోపాటు సంబంధిత పథకాలను కేంద్రం పొడిగించింది. 2028 డిసెంబరు వరకు ఉచిత బియ్యం పంపిణీ పథకాలకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. వీటి కోసం రూ. 17,082 కోట్లు ఖర్చు చేయనున్నట్లు కేంద్రం తెలిపింది. రాబోయే పండగల సీజన్‌ను దృష్టిలో ఉంచుకొని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర మంత్రివర్గం ఈ మేరకు కీలక నిర్ణయం తీసుకుంది. లోథాల్‌లో 'నేషనల్ మారిటైమ్ హెరిటేజ్ కాంప్లెక్స్' అభివృద్ధికి కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. రాజస్థాన్, పంజాబ్ సరిహద్దుల్లో రూ.4,406 కోట్లతో 2280 కి.మీ మేర రోడ్ల నిర్మాణానికి అంగీకరించింది. దేశంలో రక్తహీనత, సూక్ష్మపోషకాల లోపాలను అరికట్టేందుకు అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో ప్రధానమంత్రి పోషణ్ అనే పథకం అమల్లో ఉంది. సాధారణ బియ్యంలో పోషకాలను జోడిస్తే ఫోర్టి÷డ్ రైస్ అవుతుంది. పోషక విలువలు పెంచేందుకు కృత్రిమ విటమిన్లు, సప్లిమెంట్లు కలపడాన్నే ఫార్టి÷డ్ రైస్‌గా చెప్పుకోవచ్చు. ఆహారాన్ని బలవర్ధకం చేయడమే లక్ష్యం. బియ్యం, ఇతర ఆహార ధాన్యాలలో ఫార్టి÷డ్ రైస్ కెర్నెల్స్ కలిపి సరఫరా చేయడం ద్వారా పోషకాహార లోపాన్ని నివారిస్తామని కేంద్రం ఇప్పటికే తెలిపింది. కొన్ని జిల్లాల్లో ప్రయోగాత్మకంగా అమలు చేస్తున్నారు. బియ్యాన్ని పిండిగా మార్చి దానికి ఐరన్, జింక్, ఫోలిక్ యాసిడ్, విటమిన్ బి-12 వంటి విటమిన్లు, పోషకాలను కలిపి అనంతరం ఆ పిండిని కెర్నెల్స్‌గా మార్చేస్తారు. ఇలా తయారు చేసే పరిశ్రమలు దేశవ్యాప్తంగా పరిమితంగా ఉ?నాయి. ఆయా పరిశ్రమల నుంచి మిల్లర్లకు కేంద్రం ఈ ఫోర్టిఫైడ్ రైస్ కెర్నెల్స్ సరఫరా చేస్తుంది. ప్రతి క్వింటాలు బియ్యానికి 1 కిలో ఫార్టి÷డ్ రైస్ కెర్నెల్స్ కలిసేలా ఇప్పటికే ప్రత్యేక యంత్రాలు కూడా ఉన్నాయి. అంగన్వాడీ, మధ్యాహ్న భోజనం, ప్రజాపంపిణీ బియ్యం.. ఇలా దశలవారీగా అన్ని సంక్షేమ పథకాల ద్వారా బలవర్థక ఆహారం సరఫరా చేయాలని కేంద్రం పట్టుదలగా ఉంది. రాజస్థాన్, పంజాబ్ దేశ సరిహద్దు ప్రాంతాల్లో రోడ్ల నిర్మాణానికి రూ.4,406కోట్లు కేటాయించారు. 2,208 కిలోమీటర్ల రోడ్ల నిర్మాణానికి మంత్రివర్గం ఆమోదం తెలిపింది. పాకిస్థాన్‌తో సరిహద్దు కలిగిన ప్రాంతాల్లో సరిహద్దు గ్రామాలకు కనెక్టివిటీ పెంచుతారు. హైవేతో అనుసంధానం చేయడం ద్వారా సరిహద్దు గ్రామాల అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేస్తారు.

# పండగ పండగా లేకుండా పోయింది

(మొదటి తరువాయి)

బతుకమ్మ చీరలు వచ్చేవి. ఈ సారి పండుగ పండుగ మాదిరిగా లేకుండా పోయింది. రాష్ట్రంలో పండుగ జరుపుకునే పరిస్థితి లేకుండా భయానక వాతావారణం సృష్టించారు. వరంగల్‌లో ఓ ఎమ్మార్వో బతుకమ్మ ఘాట్ చూసేందుకు వెళితే ఇళ్లు కూలగొట్టేందుకు వచ్చారనుకొని వాళ్లను స్థానికులు తరమికొట్టారు. అలా ఉంది రాష్ట్రంలో పరిస్థితి అని కేటీఆర్ తెలిపారు. యూపీలోనే బుల్డోజర్ సీఎం ఉన్నాడుకున్నాం. కానీ మన తెలంగాణలో కూడా ఇప్పుడు అలాంటి బుల్డోజర్ సంస్కృతిని తీసుకొచ్చారు.



ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ఆఘాయిత్యాలను చూసి ప్రతి ఒక్కరూ కేసీఆర్‌ను తలచుకుంటున్నారు. అరచేతిలో వైకుంఠం చూపించి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. కానీ పది నెలల వాళ్ల పాలనలో అన్ని వర్గాలు అసంతృప్తితో ఉన్నాయి. డిసెంబర్ 9 సోనియా గాంధీ బర్త్ డే రోజునే 2 లక్షలు రుణమాఫీ చేస్తామని రాహుల్ గాంధీ స్వయంగా హామీ ఇచ్చారు. కానీ ఆ హామీ అమలు కాలేదని కేటీఆర్ గుర్తు చేశారు.

# రాజకీయ పార్టీలకు అతీతంగా నిర్వహిస్తున్న రావణ వద పర్మిషన్ ను అడ్డుకోవడం సిగ్గుచేటు.

**–ఉత్సవ్ కల్చరల్ అండ్ డెవలప్మెంట్ సొసైటీ వ్యవస్థాపకులు డాక్టర్ పొనుగోటి సోమేశ్వరరావు.**





**తొర్రూరు అక్టోబర్ 9,ప్రజా స్వేచ్ఛ**
మహబూబాబాద్ జిల్లా పాలకుర్తి నియోజకవర్గం తొర్రూరు పట్టణ కేంద్రంలో 2002 సంవత్సరం నుంచి కొంతమంది మిత్రుల సలహా మేరకు దసరా ఉత్సవాలుబి రావణ వధ వేడుకలను అత్యంత వైభవోపేతంగా ఉత్సవ్ కల్చరల్ అండ్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని ఈసారి రావన్నవద ఉత్సవాల పర్మిషన్ల అడ్డుకోవడం సిగ్గుచేటని ఉత్సవ కల్చరల్ అండ్ డెవలప్మెంట్ సొసైటీ వ్యవస్థాపకులు డాక్టర్ పొనుగోటి సోమేశ్వరరావు అన్నారు. బుధవారం స్థానిక పట్టణ కేంద్రంలోని ఉత్సవ్ కల్చరల్ అండ్ డెవలప్మెంట్ సొసైటీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో డాక్టర్ సోమేశ్వర రావు మాట్లాడుతూ ఉత్సవ్ కల్చరల్ అండ్ డెవలప్మెంట్ సొసైటీ 2002వ సంవత్సరం నుండి నేటి వరకు నిర్విరామంగా కొనసాగుతున్న రావణ వధ ఉత్సవాల వేడుకల కార్యక్రమం నిర్వహించడం కోసం, ఈ సంవత్సరం దేవాదాయ శాఖ ఉన్నతాధికారులకు పర్మిషన్ కోసం దరఖాస్తు చేయగా కొంతమంది అధికార పార్టీ కి చెందిన నాయకులు అనుమతి ఇవ్వవద్దని దేవాదాయ శాఖ వారిని ఒత్తిడి చేసి అడ్డుకోవడం ఎంతవరకు సమంజసం అని విమర్శించారు. తొర్రూరు పట్టణ కేంద్రంలో ఏ రోజు, ఏ పార్టీలకు అభ్యంతరం లేకుండా అన్ని వర్గాల ప్రజల భాగస్వామ్యంతో అంగరంగ వైభవంగా దసరా ఉత్సవాలుబి రావణ వధ వేడుకలను నిర్వహించడం జరిగిందని అన్నారు. ఈ దసరా ఉత్సవాల సందర్భంగా రావణ వద కార్యక్రమాలలో వేలాదిమంది పాల్గొనే ఉత్సవాలపై కక్షసాదింపు చర్యలు అధికార పార్టీ నాయకులకు తగదని అన్నారు. ఆనవాయితీగా నిర్వహిస్తున్న వేడుకలను అడ్డుకొని సాధించేది ఏమిటి, ప్రజల సంతోషంపై ద్వేషం ఎంతోకాలం నిలవదని.., తొర్రూరు ప్రాంతంలో ఆధ్యాత్మికత, భారతీయ సంస్కృతి సాంప్రదాయాలను కాపాడే విధంగా మా సంస్థ కొనసాగుతోందన్నారు. ప్రతి సంవత్సరం అన్నారం రోడ్డు లోని వేణుగోపాల స్వామి ఆలయ భూమిలో (శక్తి స్థల్ ) వద్ద దసరా వేడుకలు రావణాసుర వధ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఈ సంవత్సరం కార్యక్రమాల నిర్వహణ కోసం దరఖాస్తు చేసుకుంటే అధికార కాంగ్రెస్ పార్టీకి చెందిన కొంతమంది నాయకులు అనుమతులు రాకుండా తీవ్రస్థాయిలో ఆఫీసర్లను ఒత్తిడికి గురి చేసిన విషయాన్ని స్థానిక పట్టణ ప్రజలు గమనిస్తున్నారని... రానున్న రోజుల్లో ఒత్తిడి చేసిన కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని డాక్టర్ సోమేశ్వరరావు హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో ఉత్సవ్ కల్చరల్ అండ్ డెవలప్మెంట్ సొసైటీ సభ్యులు చామకూర ఐలయ్య, కుర్ర శ్రీనివాస్, ధరావత్ జై సింగ్ నాయక్, శీలం లింగన్న, చీకటి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలియజేసిన బండి రమేష్, శేరి సతీష్ రెడ్డి.



**కూకట్ పల్లి అక్టోబర్ 9,ప్రజా స్వేచ్ఛ**
మండలి చీఫ్ విప్ గా ప్రమాణ స్వీకారం చేసిన పట్నం మహేందర్ రెడ్డి ని బుధవారం కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ అసెంబ్లీ ఆవరణలో కలిసి పుష్ప గుచ్ఛం అందజేసి అభినందనలు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ భవిష్యత్తులో మహేందర్ రెడ్డి పార్టీలో మరిన్ని ఉన్నత పదవులు అధిష్టించాలని కార్యకర్తలకు, నాయకులకు నిరంతరం అందుబాటులో ఉండాలని ఆకాంక్షించారు. నాయకులు శేరి సతీష్ రెడ్డి, ప్రవీణ్, అరవింద్ రెడ్డి, ఫణి కుమార్, మణి తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాన కార్యక్రమంలో ఎర్రబెల్లి సతీష్ రావు



**శేరిలింగంపల్లి అక్టోబర్ 9,ప్రజా స్వేచ్ఛ**
పీజేఆర్ నగర్ 124 డివిజన్ లో దసరా నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా శ్రీ దుర్గమత ఉత్సవ కమిటీ నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎర్రబెల్లి సతీష్ రావు పాల్గొనడం జరిగింది. కార్యక్రమంలో సాయి గౌడ్, సంతోష్, అజయ్, దీపక్, రాహుల్, శ్రీకాంత్,వినీత్, నాగరాజు, శివ, మోహన్, శ్రవణ్, నగా సాయి, తేజ, మల్లేష్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా పనిచేయాలి

**–చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు శ్రీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి**

**–సేవా దృక్పథం పనిచేసి మంచి పేరు గడించాలి**

**–గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి రాహుల్ ఫార్మసీ, పాలీ క్లినిక్ ను ప్రారంభించిన చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి**





**శేరిలింగంపల్లి అక్టోబర్ 9,ప్రజా స్వేచ్ఛ**
గచ్చిబౌలి డివిజన్ పరిధిలోనీ గోలిదొడ్డి మెయిన్ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన 'రాహుల్ ఫార్మసీ మరియు పాలీ క్లినిక్ ను 'ఈ రోజు చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు శ్రీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి తో కలిసి ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించిన గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి ఈ సందర్భంగా హాస్పిటల్ యాజమాన్యం పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి కి గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డికి పుష్పగుచ్చం అందజేసి స్వాగతం పలికారు. అనంతరం చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు సేవ చేయాలనే లక్ష్యంగా హాస్పిటల్స్ పనిచేయాలని అన్నారు. తదంతరం గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ సేవా దృక్పథంతో మంచి వైద్యాన్ని అందుబాటు ధరలో అందిస్తూ పేరు గడించాలన్నారు. సామాన్య ప్రజలకు అందుబాటులో ఉండేవిధంగా అధునాతన హంగులతో ఈ రాహుల్ ఫార్మసీ మరియు పాలీ క్లినిక్ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్స్ రాహుల్, నీలిమ, విద్య యాదవ్, నితిన్ యాదవ్, రాజేంద్ర, గోపాల కృష్ణ , మల్లికార్జున, ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు కాలనీ వాసులు,స్థానిక నేతలు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## పిడుగుపాటుకు 12 గొర్రెలు మృతి.



**నేరేడుచర్ల అక్టోబర్ 9,ప్రజా స్వేచ్ఛ**
నేరేడుచర్ల మండల పరిధిలోని బుధవారం సాయంత్రం ఉరుములు మెరుపులతో కురిసిన వర్షం తో పాటు మండల పరిధిలోని మూసి ఒడ్డు తండాలో పిడుగు పడి బానోతు బాలు వి 12 గొర్రెలు మృతి చెందాయి. ఎంతో కష్టపడి పెంచుకుంటున్న గొర్రెలు అకాల వర్షం తో పిడుగుపాటుకు మృతి చెందినందుకు బాలు కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరయ్యారు.

## నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న నవారు మల్లారెడ్డి

**–భవిష్యత్తు తరాలకు చదువుల తల్లి ఆశీస్సులు ఉండాలి..**
**నవారు మల్లారెడ్డి**



**మహేశ్వరం నియోజకవర్గం ప్రతినిధి అక్టోబర్ 09 ప్రజా స్వేచ్ఛ**
మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 26వ డివిజన్ తిరుమలనగర్ కాలనీలో ఏర్పాటుచేసిన దుర్గామాత శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బుధవారం అమ్మవారు సరస్వతి దేవి అమ్మవారి రూపంలో దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నవారు మల్లారెడ్డి. ఈ సందర్భంగా సరస్వతి దేవి రూపంలో ఉన్న చదువుల తల్లి ఆశీస్సులు భవిష్యత్తు తరాలకు ఉండాలని అమ్మవారిని కోరుకున్నట్టు నవారు మల్లారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో దుర్గామాత ఉత్సవ సమితి చైర్మన్ మధుసూదన్ రెడ్డి, వెంకటేశగౌడ్, కుమార్, వెంకట్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, బిల్డర్ శ్రీను, వెంకటాచారి, కృష్ణయ్య మరియు కాలనీవాసులు పాల్గొన్నారు

## ప్రజలంతా సంతోషంగా ఉండేలా చూడు తల్లి

**–ఎమ్మెల్యే కెపి.వివేకానంద్....**



**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 9,ప్రజా స్వేచ్ఛ**
దుండిగల్ మున్సిపాలిటీ పరిధి మల్లంపేటలో ఏర్పాటు చేసిన దుర్గాదేవి నవరాత్రి వేడుకల్లో అమ్మవారు సరస్వతి దేవిగా దర్శనమిచ్చారు. ఈ నవరాత్రి వేడుకలకు ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ దేవీ నవరాత్రులలో భాగంగా అమ్మవారు సరస్వతి అవతారంలో ఉంటూ విద్యాబుద్ధులు ప్రసాదించే తల్లిగా పూజలందు కుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ అర్కల అనంతస్వామి, స్థానిక బస్తీ తదితరులు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మికతతోనే ప్రశాంత జీవనం...

**–ఉజ్జయిని మహంకాళి అమ్మవారిని కుటుంబ సమేతంగా దర్శించుకున్న – టిపిసిసి అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం.**



**కూకట్ పల్లి అక్టోబర్ 9,ప్రజా స్వేచ్ఛ**
ప్రజలు ఆధ్యాత్మికతను అలవర్చుకుంటే ప్రశాంతమైన జీవనం కొనసాగించవచ్చునని టీపీసీసీ అధికార ప్రతినిధి డాక్టర్ సత్యం శ్రీరంగం అన్నారు. బుధవారం దేవీ నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి అమ్మవారిని కుటుంబ సమేతంగా దర్శించుకుని ఆయన ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అల్లాపూర్ డివిజన్, గణేష్ నగర్ కాలనీ లో పన్నాల రాజశేఖర్ రెడ్డి ఆహ్వానం మేరకు నవ దుర్గ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన దుర్గ మాత మండపంలో అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు సత్యం శ్రీరంగం ని ఘనంగా శాలువాతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందచేశారు. అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ ఆపద నుండి ఆదుకునే దుర్గామాత అనుగ్రహంతో ప్రజలంతా సుఖసంతోషాలతో విరాజిల్లాలని, ఆధ్యాత్మిక భావాలు, దైవ చింతన సమాజంలో శాంతికి దోహదం చేస్తాయని, ప్రతి ఒక్కరు భక్తి భావాలను అలవర్చుకోవాలని అన్నారు. తెలంగాణ ప్రజలందరికీ దేవీ శరన్నవరాత్రి ఉత్సవ శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు విశాల్, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ నరసింహ యాదవ్, డివిజన్ మహిళా అధ్యక్షురాలు భారతమ్మ, తూము కొండల్, అరుణ్ గౌడ్, బాల, గోవింద్, కృష్ణ, మోహిత్, కమిటీ సభ్యులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



**కూకట్ పల్లి అక్టోబర్ 9,ప్రజా స్వేచ్ఛ**
ఆల్విన్ కాలనీ 124 డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో అంగరంగవైభవంగా నిర్వహించే బతుకమ్మ దసరా ఉత్సవాలకు ముఖ్యఅతిధిగా మాజీ ఎం.పి గడ్డం రంజిత్ రెడ్డి ని యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించడం జరిగింది. కార్యక్రమంలో మజర్ తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 14న గ్రూప్ 1 మెయిన్స్ పరీక్ష హాల్ టికెట్లు

ప్రజా స్వేచ్ఛ

తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ టీజీపీఎస్సీ,గ్రూప్ 1 అభ్యర్థులకు కీలకమైన సమాచారాన్ని అందిం చింది. 2024, అక్టోబర్ 21 నుండి 27 వరకు జరుగ నున్న గ్రూప్ 1 మెయిన్స్ పరీక్షల హాల్ టికెట్లు 2024, అక్టోబర్ 14 నుండి అందు బాటులో ఉంటాయని ప్రకటించింది. టీజీపీఎస్సీ సెక్రటరీ నవీన్ నికోలస్.. అభ్యర్థులు హాల్ టికెట్లను టీజీపీఎస్సీ అధికారిక వెబ్ సైట్ ద్వారా డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు. డౌన్‌లోడ్ సమయంలో ఏమైనా సమస్యలు ఎదురైతే, టోల్ ఫ్రీ నంబర్ లేదా కమిషన్ అధికారులను సంప్రదించవచ్చని చెప్పారు. పరీక్షలు మధ్యాహ్నం 2 గంటల నుంచి 5 గంటల వరకు జరుగనున్నాయి. అభ్యర్థులను మధ్యాహ్నం 12.30కి పరీక్ష కేంద్రాలకు అనుమతిస్తారు, కాగా మధ్యాహ్నం 1.30కు గేట్లు మూతబడతాయని అధికారులు వెల్లడించారు.

అభ్యర్థులకు సాయం అందించేందుకు ప్రత్యేక హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయబడినట్లు కూడా తెలియజేశారు. తెలంగాణలో గ్రూప్ 1 మెయిన్స్‌కు 31,382 మంది అభ్యర్థులు అర్హత సాధించారు. జూన్ 9న నిర్వహించిన గ్రూప్ 1 ప్రిలిమ్స్ పరీక్షకు 3.02 లక్షల మందికి పైగా హాజర య్యారు.అభ్యంతరాల స్వీకరణ తర్వాత ఫలితాలను విడుదల చేశారు. గ్రూప్ 1 మెయిన్స్‌లో



మొత్తం ఆరు పేపర్లు ఉంటాయి, ప్రతి పేపర్ 3 గంటల వ్యవధిలో 150 మార్కులకు నిర్వహించ బడుతుంది. పరీక్షలు క్రింది షెడ్యూల్ ప్రకారం ఉంటాయి:

జనరల్ ఇంగ్లీష్ (క్వాలిఫైయింగ్ పేపర్): అక్టోబర్ 21
పేపర్- I జనరల్ ఎస్సే
అక్టోబర్ 22 పేపర్- II (చరిత్ర, సంస్కృతి, భూగోళశాస్త్రం): అక్టోబర్
అక్టోబర్ 23పేపర్- III (ఇండియన్ సొసైటీ, రాజ్యాంగం, అడ్మినిస్ట్రేషన్
అక్టోబర్ 24 పేపర్- IV (ఎకానమీ, డెవలప్మెంట్):
అక్టోబర్ 25 పేపర్- V (సైన్స్ - సాంకేతికత, డేటా ఇన్టర్ప్రెటేషన్): అక్టోబర్ 26 పేపర్- VI (తెలంగాణ ఉద్యమం, రాష్ట్ర నిర్మాణం): అక్టోబర్ 27



**తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి**

మెయిన్స్ పరీక్ష ఇంగ్లిష్, తెలుగు, ఉర్దూ భాషల్లో నిర్వహించబడుతుంది. జనరల్ ఇంగ్లీష్ తప్ప, మిగిలిన పేపర్లను అభ్యర్థులు ఎంచుకున్న భాషలో రాయాలి. గతంలో రెండు సార్లు గ్రూప్ 1 పరీక్షలు రద్దు కావడంతో అభ్యర్థులు తీవ్ర ఒత్తిడికి గురయ్యారు.

**-తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి ఒక ప్రకటనలో తెలియజేశారు.**

# భారతరాజ్యాంగం ఎస్సీ.ఎస్టీలకు కల్పించిన నిధుల వివరాలు

ప్రజా స్వేచ్ఛ

నిధులు గురించి కానీ ఎస్సీ.ఎస్టీ వర్గాల అభివృద్ధికి ఉపయోగించినవి నిధులు ఎంత..మిగులు నిధులు ఎంత..అని ఒక్క ఎస్సీ, ఎస్టీ. ఎమ్మెల్యే. ఎంపీ. ఎమ్మెల్సీ చట్ట సభలకు. స్థానిక సంస్థలకు ఎంపికైనా వారు ఒక్కరైనా అసెంబ్లీలో.పార్లమెంట్లో నైనా.గళం విప్పరా. ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్ ద్వారా ప్రభుత్వఉద్యోగాలు పొందిన వాళ్ళు అయినా ఎస్సీ,ఎస్టీలనులిచైతన్య పరిచరా. లేదు..

బాబాసాహెబ్ డా "అంబేద్కర్ గారు అణగారినవర్గాల అభివృద్ధి. వివక్షత. అసమానతలు. పోయి సమానత్వం రావాలని తన జీవితాన్నికుటుంబాన్ని త్యాగం చేసి కల్పించిన ప్రాథమిక హక్కులు.అమలు కాకుండా రిజర్వేషన్లు సరిగ్గా అమలు చేయకుండా విభజించి పాలిస్తున్న ప్రభుత్వలపై ఒక్క సరైనా. ప్రజాప్రతినిధులు. కులసంఘాలు. మేధావులు గళం విప్పరా

రాజ్యాంగ లక్ష్యం చదువుకున్న వాళ్లకు ఉద్యోగాలు స్వయం ఉపాధి అన్న ప్రభుత్వలు కల్పించాలి.. కానీ అగ్రవర్ణ ప్రభుత్వలు అధికారం అగ్రవర్ణ వారసత్వఆస్తిగా మరి. ఎస్సీ.ఎస్టీలను రాజకీయంగా,ఆర్థికంగా.సామజికంగా అగ్రవర్ణాలతో సమానంగా తీసుకురకుండా. విభజించి.పాలిస్తూన్నా పాలకుల కుటిల రాజకీయం అర్థం చేసుకోకుండా. రాజ్యాధికారం వైపు చూడకుండా. ఎస్సీ. ఎస్టీల మధ్య చిచ్చు పెడుతూ. రాజ్యాధికారం అనే ఆలోచన రాకుండా.. పాలకులే శత్రువులు అని గ్రహించకుండా ఆడుతున్న చదరంగంలో అగ్రవర్ణ ప్రభుత్వపాలకులుగా 78"సంవత్సరాలు అధికారంలో శాశకులుగా ఉన్నారంటే.. ఎస్సీ.ఎస్టీ బీసీ లా మూర్కత్వం అంతా ఇంత కాదు....

మాయల ఫకీర్ ప్రాణం చిలకలో ఉన్నట్టు... అగ్రవర్ణాల ప్రాణం రాజ్యాధికారంలో ఉందని దళిత బహుజనులు తెలుసుకోలేక పోతున్నారు... భారతదేశంలో. రాజ్యాంగం అమలు చేయకుండా ప్రధాన మంత్రులు. కీలక పదవులు. సుప్రీం కోర్టు జడ్జిలు. దేవాలయాలలో పూజారులు.అన్నిరంగాలలో. 10%శాతం ఉన్న అగ్రవర్ణలపాలకులే వారి ప్రజలను జనాభాను.



**తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి**


మించి. అన్నిరంగాలలో ఉన్నారు అంటే అధికారం ఎంత గొప్పదో చుడండి గొర్రెలుగా ..90"%ఉన్న ఎస్సీ ఎస్టీ. బీసీ. మైనార్టీలను... వారు అధికారంలో రాకుండా. కులగణన చేయకుండా అడ్డుపడుతున్న పార్టీలను గుర్తించని అవివేకులు. దళితబహుజనులు... అన్యాయమే చట్టమైన ప్పుడు న్యాయం కోసం ఉద్యమించని పోరాడని బానిసలుగా. చెంచాలుగా ఉన్న సమాజం స్వాత్రంత్రం అంటే ఏమి తెలుసు అధికారం అంటే ఏమి తెలుసు... అధికారం అందుకొని సమాజం. బానిసత్వంలో మగ్గల్సిందే.. చరిత్ర ఎప్పుడు పోరాడి వారికే బానిస సంకెళ్లు తెంచి అధికార మార్గం వైపు నడిపించింది....90%రాజ్యాంగ హక్కులు కల్పిస్తే 10% శ్రమించకుండా జరిగిన అన్యాయాలపై హక్కుల ఉల్లాగాణ పై యుద్ధం ప్రకటించకుండా మౌనం గా ఉండే మేధావుల వల్ల జాతి నాశనం అయ్యింది... మేధావుల అక్షరాం ప్రజలను చైతన్య పరిచే విప్లవం గా మరి ప్రభుత్వలను కూల్చాకుండా.బాసటగా నిలుస్తున్నారు.. ఇద్దేక్కడి న్యాయం ఎదెక్కడి చట్టం.. జాతిప్రజలకు అన్యాయం జరుగుతుంటే ప్రశ్నించలేని పోరాడలేని ప్రజాప్రతినిధులు.. మేధావులు. కులసంఘాలు. మీడియా. ప్రతికలు. ప్రతిపక్షలు ఎవ్వరి కోసం... దేశ రాష్ట్ర పాలకులు.. మద్యం షాపులు తెరచి. యువతి యువకులను త్రాగుబోతులను. తయారు చేసి మతం. ధర్మం మత్తుల్లో కేసులలో ఇరికించి పార్టీ కార్యకర్తలు గా బానిసలుగా చేశారు... తెలంగాణాలో ఎస్సీ, ఎస్టీలపై జరుగుతున్న అన్యాయాలపై ఏ రిజర్వేషన్ ద్వారా ఎన్నికైన ఎంపికైన ఎమ్మెల్యే.ఎంపీ ఎమ్మెల్సీ స్థానిక సంస్థలప్రజాప్రతినిధులు పట్టదా.. ఎటుపోతుంది దేశం. సమాజం.. మనరాజ్యాంగం ఇచ్చిన చైతన్యం.. ఇదేశా ములవాసుల వాటా ప్రకారం అందాల్సిన వాటా నేటికీ దోపిడీ జరుగుతున్న శకుని ప్రభుత్వలు అన్నదమ్ముల వాలే ఉన్న దళిత సమాజాన్ని విచ్చినం చేస్తున్నారు. కులావృత్తులు నాశనం చేశారు. రాజ్యాంగరిజర్వేషన్ అందకుండా ఉద్యోగాలు లేకుండా ఆర్థికంగా సామజికంగా. రాజకీయంగా. వివక్షత అసమానతలు పెంచి అత్యాచారాలు హత్యలు చేసి. పోరాడకుండా. ఉద్యమించకుండా ప్రశ్నించకుండా. చేస్తున్నాదోపిడీ పాలకులరాజకీయం అంతం చేయకుంటే..దళిత బహుజనుల భవిష్యత్. మూతికి ముంత ముడ్డికి చీపురు తప్పదు.. జాతీయ, అగ్రవర్ణ పార్టీలలో రిజర్వేషన్ సీట్లు పై గెలివ కుండా. కొత్త పార్టీ పెట్టి. ఎంపీ అయి పార్లమెంట్లో సింహం లాగా జరిగిన అన్యాయాలపై గర్జిస్తున్నా ఆజాద్ చంద్రశేఖర్ రావణ్.. తిరుమవలన్ ఎంపీ.స్వాత్రంత్ర ఎంపీలు ఎమ్మెల్యేలు లాంటి జాతిబిడ్డలను దేశ ప్రజలు గుండెల్లో పెట్టుకొని మహనీయుల కలలు నిజం చేసే శాశకులు మన జాతిలో ఉన్నారని గుర్విస్తున్నారు.. జాతీయ ప్రాంతీయ పార్టీలలో రిజర్వేషన్ ద్వారా ఎంపికైన వాళ్ళను.. జాతి ద్రోహులుగా దేశాప్రజలు చూస్తున్నారు... చరిత్రలో బుట్లు నాకివాళ్ళ చరిత్ర ఎప్పుడు లికించలేదు.. పోరాడి ప్రజాశ్రేయస్సు కోరే నిస్వార్థ పోరాట వీరులను పంచభూతలు హక్కున చేర్చుకున్నాయి... చరిత్రకు ఊపిరీగా మార్చాయి

**-తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి ఒక ప్రకటనలో తెలియజేశారు.**

# అశోక్ గౌడ్ రాజన్న సిరిసిల్లా జిల్లా కోర్టు కి రావడం జరిగింది

ప్రజా స్వేచ్ఛ

తెలంగాణ ప్రదేశ్ లీగల్ , హ్యూమన్ రైట్స్ RTI డిపార్ట్మెంట్ రాష్ట్ర చైర్మన్ గౌరనీయులు పొన్నం అశోక్ గౌడ్ గారు ఈరోజు రాజన్న సిరిసిల్లా జిల్లా కోర్టు కి రావడం జరిగింది ఆయనకు లీగల్ డిపార్ట్మెంట్ రాష్ట్ర కన్వీనర్ బుర్ర రవితేజ గౌడ్ మరియు జిల్లా లీగల్ సెల్ వైస్ ప్రెసిడెంట్ కొండాపురం వెంకట్ రెడ్డి గారు సాదరంగా ఆహ్వానించి శాలువాతో సత్కరించారు తదనంతరం బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ దోర్నాల సంజీవ రెడ్డి గారు శాలువాతో సత్కరించారు ఇట్టి కార్యక్రమంలో పొన్నం అశోక్ గౌడ్ గారు మాట్లాడుతూ న్యాయవాదులకు ఎలాంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకురావాలని అలాగే జూనియర్ న్యాయవాదుల సమస్యలను కూడా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి అట్టి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా అని



హామీ ఇవ్వడం జరిగింది ఇట్టి కార్యక్రమం లో లీగల్ డిపార్ట్మెంట్ జిల్లా నాయకులు కల్యాణ చక్రవర్తి , గుర్రం ఆంజనేయులు , ధర్మేందర్ , గోవర్ధన్ రెడ్డి , పసుల కృష్ణ , చౌటపెల్లి వేణుగోపాల్ , దేవరాజు బిగ్గుళ్ల బాబు శేఖర్ , బొడ్డు ప్రశాంత్ బుర్ర వివేక్ గౌడ్ గొడిసెల భగవాన్ , కడగండ్ల తిరుపతి , అనిల్ మరియు మహిళా న్యాయవాదులు పాల్గొనడం జరిగింది

**.-తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి ఒక ప్రకటనలో తెలియజేశారు.**



**తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి**



ప్రజా స్వేచ్ఛ

తెలంగాణ రాష్ట్ర శాసన మండలి చీఫ్ వీప్ గా బాధ్యతలు స్వీకరించిన శ్రీ పట్నం మహేందర్ రెడ్డి గారికి శుభాకాంక్షలు తెలియజేసిన తెలంగాణ రాష్ట్ర TUFIDC చైర్మన్ శ్రీ చల్లా నర్సింహారెడ్డి గారు...

# బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షునిగాఎన్నికైన మంజ మల్లేశం



ప్రజా స్వేచ్ఛ

బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షునిగాఎన్నికైన మంజ మల్లేశం గారిని ఈరోజు ముస్త్యాల గ్రామ అధ్యక్షుడు ఎలికట్టె శ్రీనివాస్ గౌడ్ మరియు కార్యకర్తలు అజహరుద్దీన్ ,కొంగరి రవి ,యూత్ సెక్రటరీ బొల్గం చందు గౌడ్ ,సోహెల్ , NSUI చేర్యాల మండల అధ్యక్షుడు బండారి సతీష్ గార్లు సన్మానించడం జరిగింది

# విజేతలకు బహుమతులు అందజేసిన..!!

**-ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి**



మెదక్ జిల్లా (ప్రతినిధి ప్రజా స్వేచ్ఛ

మెదక్ జిల్లాలోని క్రీడలు చాలా అవసరం... గ్రామాల్లో ఉన్న యువతను సంఘటితం చేస్తాయి... క్రీడలతో స్నేహ భావం పెంపొందుతుందని నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి అన్నారు. మెదక్ జిల్లా కొల్చారం మండలం కోనాపూర్ గ్రామంలో కోనాపూర్ కబడ్డీ ప్రీమియర్ లీగ్ - 3 సీజన్ పోటీల్లో విజేతలకు బుధవారం విన్నర్ కు పన్నెండు వేల రూపాయలు, రన్నర్ కు 6000 రూపాయలు నగదు బహుమతులు మరియు ట్రోఫీలను అందజేశారు. కొల్చారం మండల బి.ఆర్.ఎస్ యువత అధ్యక్షులు తుంకులపల్లి సంతోష్ రావు గత మూడు సంవత్సరాలుగా స్పాన్సర్ గా కబడ్డీ పోటీలను నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో స్పాన్సర్ తుంకులపల్లి సంతోష్ రావు, తాజా మాజీ సర్పంచ్ రమేష్, తాజా మాజీ ఉపసర్పంచ్ సుకన్య మధుసూదన్ రెడ్డి, మాంసంపల్లి వెంకటేశం, మోత్కు మల్లేశం లతో పాటు కొల్చారం మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు గౌరిశంకర్ గుప్తా, మండల టిఆర్ఎస్ ముఖ్య నాయకులు ముత్యం గారి సంతోష్ కుమార్, మండల సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి , సోమ నరసింహులు, మాందాపూర్ రాజా గౌడ్, పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు రోజా దేవి





శేర్లింగంపల్లి (ప్రతినిధి ప్రజా స్వేచ్ఛ

వివేకానంద నగర్ డివిజన్ సుమిత్రానగర్ లోని కనకదుర్గమ్మ దేవాలయం దగ్గర జరిగిన సరస్వతి పూజ అన్నదాన కార్యక్రమంలో స్థానిక నాయకులు భక్తులతో కలిసి పాల్గొనారు. కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు రోజా దేవి మాట్లాడుతూ కనకదుర్గమ్మ దేవాలయం అన్నదాన కార్యక్రమానికి సహకరించిన భక్తులందరినీ సన్మానించి అమ్మవారి దేవాలయం కి వచ్చిన భక్తుల అందరికీ అలాగే సహకరించిన అందరికీ కూడా అమ్మ ఆశీర్వాదాలు ఉండాలని మనసారా కోరుకుంటున్నాను అని అన్నారు.

# శరీరిక మానసిక ఆరోగ్యాన్ని జాగ్రత్త వహించండి

**-(శారీరక మానసిక ఆరోగ్యమే మనిషి ప్రగతికి తొలి మెట్టు)**

మానసిక ఆరోగ్యాన్ని అశ్రద్ధ చెసిన చికిత్సను మద్యలో ఆపి వేసిన అదుపు తప్పే ప్రమాదం వుంది. దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలు మానసిక ఆరోగ్యం పై తీవ్ర ప్రభావ చూపిస్తాయి. ఆరోగ్య సూత్రాలపై అవగాహన మానసిక ఆరోగ్యం శారీరక ' ఆరోగ్యాన్ని తీవ్రంగా దెబ్బతీస్తుంది.మానవుడు శారీరక మానసిక ధారుఢ్యత పట్ల అప్రమత్తంగా ఉండేందుకు అవసరమైన ఆరోగ్య సూత్రాల పట్ల అవగాహన కలిగి ఉండాలి. మానసిక వ్యాధుల మీద చర్చ జరగాలి మానసిక రోగం చెబితే చాలా మంది బయంతో వణికి పోతారు.మానసిక జబ్బు గురించి బాహాటంగా చర్చించడానికి .చెప్పుకోవడానికి సంకొచిస్తారు తమలో తాము మదన పడి వ్యాధి తీవ్రతను పెంచుకునే ధోరిణిపెరిగిందని ఆరోగ్య సర్వేలు చెబుతున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా 450 మిలియన్ పైగా మానసిక రుగ్మతలతో సతమత మౌతున్నారని వైద్య సర్వేలు వెల్లడిస్తున్నాయి. విశ్వ వ్యాప్తంగా 13% అనారోగ్యాలు మానసిక సంబండమైనవిగా గుర్తించారు. ప్రపంచ స్థాయిలో మానసిక ఆందోళనలతో ఏడాదికి 8 లక్షల మంది ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. మానసిక బలహీనలతో79% ఆత్మహత్యలు దిగువ పేద మధ్యతరగతి కుటుంబాల్లో నమోదైనాయి. మానసిక రోగులకు ట్రీట్మెంట్ కొరకు ప్రపంచ వ్యాప్తంగా 16 ట్రిలియన్స్ డాలర్ల ఆర్థిక భారం పడుతుంది.2020 నాటికి ప్రపంచ ఆరోగ్య సంస్థ అంచనాల ప్రకారం 45 కోట్ల మంది ప్రజలు మానసిక దుర్బలత్వంతో' వైకల్యముతో బాధపడుతున్నారు. రాను రాను ఈ సమస్సతీవ్రమయ్యే సూచనలున్నాయి. మానసిక ఒత్తిడి అనేది రెండవ అతిపెద్ద తీవ్రమైన వ్యాధిగా మారి ప్రజల మీద ఆర్థిక భారాన్ని మోపుతోంది.( ముర్రే అండ్ లోపెజ్) 1996 లో జరిపిన అధ్యయనం ప్రకారం అభివృధి చెందిన 'అభివృధి చెందుతున్న దేశాలలో ఒత్తిడి పెరిగి మానసిక సమస్యలు తీవ్రమై మానసిక వ్యాధుల.వైద్య ఖర్చులు మోయలేని ఆర్థిక భారాన్ని కలిగిస్తుంది తన పరిశోధనలో చెప్పాడు. మానసిక వైద్య నిపుణుల అంచనాలు మానసిక వైద్య నిపుణుల అంచనా ప్రకారం 40 శాతం మంది పిచ్చి వాళ్లే ఉన్నారని వైద్యారోగ్య సర్వేలు వెల్లడిస్తున్నాయి. వాస్తవానికి సమాజములో 2.శాతం మంది మాత్రమే మానసికంగా ఫీట్ గా ఉన్నట్లు అంచనాలు తెలుపుతున్నాయి.మానసిక వైకల్యం వచ్చిన వారిలో సగానికి పైగా 14 ఏళ్ల లోపు వయసు నుంచి ఈ సమస్య ప్రారంభమౌతుంది .మొత్తం 20 శాతం మంది బాల బాలికల్లో ఈ అవలక్షణం ఉన్నట్లు తేలింది.భయంకర సంఘటనలు సామాజిక పరిస్థితుల కారణంగా మానసిక వైకల్యం చెందడం సర్వ సాధారణ కారణంగా చెబుతున్నారు.మానసిక రుగ్మతలు బిరకాలు మన సమాజములో వింత ప్రవర్తనలు వింత పోకడలు ఉన్న వ్యక్తులు కనిపిస్తుంటారు. ఒకరికి డబ్బు పిచ్చి' ఒకరికి తిండి పిచ్చి ' నగల పిచ్చి' ఆస్తుల సంపాదన పిచ్చి' సినిమాలు విపరీతంగా చూడడం' నటన పిచ్చి 'గొప్పలు చెప్పుకునే పిచ్చి' ఆడంబరాలకు పోయేపిచ్చి' వివిధ రకాల. మానసిక రుగ్మతలు వున్న వారుమనచుట్టూకనిపిస్తుంటారు. అవధులు దాటిన అలవాటు లక్షణం పిచ్చి కింద పరిగణిస్తారు. మానసిక వైఫల్యాలు వైద్య పరిభాషలో మానసిక వైపల్యాలు అనేక రకాలు గా పెరుకొంటారు. డిప్రెషన్ 'యంగ్సిటి 'యాంగ్సిటి నురోసిస్ 'బైపోలార్ డిజార్డర్ సోషల్ 'యంగ్సిటీ డిజార్డర్‌ల పానిక్ డిజార్డర్ 'అబ్సెసివ్ కంపల్సివ్ డిజార్డర్ 'పోస్ట్ ట్రామా టెక్ డిజార్డర్' ఫోబియా 'మానియా' స్కిజోఫెనియ' డిల్లుషన్ డిజార్డర్ స్లీప్ డిజార్డర్ ' ఇన్ఫరియారిటీ' కాంప్లెక్స్'సుపిరియారిటీ కాంప్లెక్స్ ' అడ్డిక్షన్ 'ఇల్లుషన్ 'లాంటి మానసిక వైకల్యాలు వుంటాయి. మానసిక ఉద్రిక్తతలను తగ్గించుకో క పోవడం వల్ల నిగ్రహాశక్తి కోల్పోవడం వల్ల మానసిక రుగ్మతలు పెరుగుతున్నాయి . కష్ట కాలంలో (సమయములో) క్లిష్ట పరిస్థితుల్లో ఒత్తిడి కి లోనుకాకుండా కుంగి పోకుండా మనోధైర్యం తో ఆలోచనలు చేస్తే మెదడు సక్రమంగా పనిచేస్తుందని వైద్యులు సలహా ఇస్తుంటారు . మానసిక ఒత్తిడి విషవలయంలో పడకుండా ఓరుపు 'సహనం 'ప్రశాంతత నిగ్రహ 'అలవరుచుకోవాలి. మానసిక ప్రశాంతతబి జీవనశైలి మానసిక ప్రశాంతత జీవన శైలి కావాలి.రోజు వ్యాయామం 'మెడిటేషన్ 'సోషల్



తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

ఇంటరాక్షన్ ' పౌష్టిక ఆహారం 'రిలాక్సేషన్ ఎక్సర్సైజ్ ' మనసుకు హాయి నిచ్చే సంగీతం వినడం .భజన ఆధ్యాత్మిక కార్యక్రమాలలో భాగస్వామ్యం కావడం. పెద్ద., సమస్యలు వచ్చినప్పుడు ఆందోళనకు గురికాకుండా కుంగి పోకుండా ఉద్రిక్తతలకు లోనుకాకండ మనసును దృఢంగా వుంచుకోవాలి.ప్రతి సమస్యకు పరిష్కారం వుందన్న విషయాన్ని బలంగా నమ్మాలి. మన పట్ల మనకు నమ్మకం వుండాలి. సహనంతో సమస్య పరిష్కార మార్గాలనుఅనుసరించాలి.ఇలా చేస్తే మానసిక రుగ్మతలు అనారోగ్య సమస్యలు మన దరి చేరవని మానసిక వైద్యులు చెబుతున్నారు. క్లిష్టతరమైన సమస్యలు వస్తే తల మునకలు కాకుండా తోటి వారితో షేర్ చేసుకొని వారి సహాయం సలహా తీసుకుంటే ఆందోళన ఒత్తిడి తగ్గుతుంది. అందని వాటికి అర్రులు చాచడం నెరవేరని సాధ్యం కాని పనుల గురించి ఆలోచించడం మానుకోవాలి.ఆందోళన చెందకుండ మనసును దృఢంగా వుంచుకోవాలి. వృద్ధుల్లో మానసిక కుంగు బాటు ఎక్కువ ఉమ్మడి కుటుంబాలు విచ్ఛిన్నం కావడం' నవ నాగరికత' విదేశీ సంస్కృతి 'విదేశీ చదువులు' విదేశీ కొలువల పై పెరిగిన క్రేజీ వల్ల వృద్ధాప్యంలో వుండే ఒంటరి తల్లి తండ్రుల సంఖ్య రోజురోజుకు పెరిగి పోయింది. ఆత్మీయత కరువై' ఆంథొళన ఒత్తిడి వారికి శాపంగా పరిణమించింది ఈ స్థితి వల్ల చాలా మంది వృద్దులు మానసిక వ్యాధులతో ఆసుపత్రుల్లో చేరేవారి సంఖ్య గణనీయంగా పెరిగిందని ఆరోగ్య సర్వేలో తేలిన నిజం. వృద్ధులతో పాటు మధ్య వయసు వారిలో కూడా మానసిక వ్యాధులు వస్తున్నాయి.మానసిక చికిత్స కేంద్రాలకు వచ్చే వారిలో వృద్దులు 25 శాతం మంది ఉన్నారని సర్వేలో తేలింది. వృద్దులు ఎక్కువగా డిప్రెషన్ 'నిద్రలేమి 'ఆందోళన కుంగుబాటు'డిమెన్షయా లాంటి 'మానసిక రుగ్మతలతో ఆసుపత్రులకువస్తున్నారు.వృద్ధాప్యంలో మానసిక అనారోగ్యం కలుగకుండా జాగ్రత్తలు పాటించాలి. కుటుంబ సభ్యులు వృద్ధుల పట్ల ప్రేమ' ఆదరణ చూపించాలి . సకాలంలో వైద్య 'ఆరోగ్య సలహాలు తీసుకొని చికిత్స చేయించుకోవాలి. మానసిక సమస్యలు ఏర్పడితే వయసుతో సంబంధం లేకుండా సైక్రటిస్ట్( మానసిక వైద్యుని) వద్ద చికిత్స తీసుకోవాలి. వాయిదా వేయడం మానుకోవాలి. ఓర్పు 'సహనం ' సంతృప్తి' పాటించాలి ఎసమాజం వేగంగా పరుగెడుతుంది.ఉరుకుల పరుగు ల జీవితం లో ఓర్పు' సహనం సమన్వయం 'అలవాటు చేసుకోవాలి. అల్పకాలములో అత్యధిక ధనికులు కావాలని ప్రపంచాన్ని జయించాలని జీవితములో నిరంతరం పరుగులు పెడుతున్నారు. ఈ వేగములో పడికుటుంబ సభ్యులను అయిన వారిని పట్టించుకోవడం లేదు.ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తున్నారు. భంధాలనుతెంచుకోవద్దు బంధాలను అనుబంధాలను మరిచిపోతున్నారు."జీవితంలో వేగం ఉండాలి కాని వేగమే జీవితం కాకూడదు".కష్టాల్లో బాధల్లో మన వాళ్ళు ఆత్మీయులు తోడుంటే ఆ ధైర్యమే వేరుగా ఉంటుంది. డబ్బులు పోతే మళ్ళీ సంపాదించవచ్చు .బంధాలు అనుబంధాలు తెంచుకుంటే తిరిగి రావు. నవ్వుతూ జీవించాలి వ్యసనాలకు స్వస్తి చెప్పి నవ్వుతూ నవ్విస్తూ జీవిస్తే ప్రశాంతత చేకూరి మానసిక సమస్యలు రావు.కష్టాలు సమస్యలు బాధలు మన జీవితములో అంతర్భాగాలు అవి వుంటూనే ఉంటాయి. వాటితో సహజీవనం చెయ్యల్సిందే .వాటికి భయపడకుండా మనోధైర్యం తో ఎదురుకోవాలి. చింతన మానుకొని ప్రశాంతతను పెంచుకొని శాంతియుత జీవనం కొనసాగిస్తే మానసిక ఆరోగ్యం మన సొంతమవుతుంది. మన ఆరోగ్యం మన చేతుల్లోనే వుంది .మానసిక ఆరోగ్యమే మహాభాగ్యము అనేది మన జీవన శైలి కావాలి. ప్రభుత్వాలు బికృషి మానసిక ఆరోగ్య విధానాలు కేవలం మానసిక వైకల్యాలు పరిమితంకాకూడదు."మానసికఆరోగ్యమే" కేంద్రంగా వైద్య ఆరోగ్య విధానాలు రూపొందించాలి.ప్రపంచ ఆరోగ్య సంస్థ సభ్య దేశాల వైద్య 'ఆరోగ్య విధానాలను సమన్వయం చేసుకుంటూకాలానుగుణంగా వస్తున్న వైద్య విధానాల పట్ల అవగాహన చైతన్యం కలిగిస్తుంది. వివిధ ప్రభుత్వాలు అమలుచేస్తున్న వ్యూహాలను ప్రణాళికలను ఏకీకృతం చేస్తూ సంఘటిత పరుస్తోంది .మానసిక ఆరోగ్యం కోసం ప్రభుత్వ సమాజం సమిష్టి కృషి చెయ్యాలి.పిల్లల మనోవికాసానికి చర్యలు చేపట్టాలిభవిష్యత్ మానవ వనరులైన పిల్లల మనోవికాసానికి చేయూతను ఇచ్చే కార్యాచరణకుపూనుకోవాలి.పిల్లల పెంపకం 'చైల్డ్ సైకాలజీ 'అంశాల మీద టీచర్స్ కు తల్లి తండ్రులకు అధ్యాపకులకు "శిక్షణ కేంద్రాలు" ఏర్పాటు చెయ్యాలి. మానసిక ఆరోగ్యం పట్ల యూనివర్సిటీలలో అద్యయనం పరిశోధనకు ప్రభుత్వం బడ్జెట్ కేటాయించాలి.ఆర్థిక సమస్యల పరిష్కారం ప్రభుత్వ కృషి ఎదరికం "నిరుద్యోగం 'ఆర్థిక అసమానతలు 'ప్రాంతీయ అసమానతలు 'సామాజిక అంతరాలు స్త్రీ 'పురుష 'లింగ వివక్షత 'ఉమెన్ ట్రాఫికింగ్ బాలకార్మిక వ్యవస్థ 'వెట్టి చాకిరి మొన్నగు సామాజిక 'ఆర్థికసమస్యలనుపరిష్కరించిజీవన భద్రత 'భరోసాకు కావలసిన సామాజిక ,'ఆర్థిక రాజకీయ వాతావరణం ప్రభుత్వాలు కలిపించాలి.

సాంఘికంగ.ఆర్థికంగా "మహిళలకు సాధికారిత "కలిపించాలి.

వయో వృద్ధులకు సాంఘిక సహాయాలు అందించడం

డే సెంటర్స్ "ఓల్డ్ ఏజ్ హెూమ్స్" నేలకొల్పాలి.

పాఠశాలలో మానసిక' ఆరోగ్యాన్ని పెంపొందించే పాఠ్యాంశాలు ప్రవేశ పెట్టాలి. మనో వికాసం' మనోధైర్యం పెంచే కార్యక్రమాలలో విద్యార్థులను భాగస్వాములను చెయ్యాలి. కౌన్సిలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయాలి పనిచేసే చోట మానసిక ఆరోగ్య సంరక్షణ కొరకు "కౌన్సిలింగ్ కేంద్రాలు" నెలకొల్పి సుశిక్షితులైన వైద్య ఆరోగ్య సిబ్బందిని ఏర్పాటు చెయ్యాలి . ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య పథకం అద్వైర్యంలో మురికి వాడల్లో గ్రామీణ ప్రాంతాలలో ఉచిత మానసిక ఆరోగ్య శిబిరాలు ప్రభుత్వం నిర్వహించాలి. మౌళిక సదుపాయాలు ఆత్మగౌరవం ప్రభుత్వం ప్రజలకు మౌలిక సదుపాయాలు గృహ వసతి 'విద్య' వైద్య 'రవాణా సౌకర్యాలు ఏర్పాటుచేసి వారిలో ఆత్మగౌరవాన్ని పెంపొందించాలి. సమాజంలో ఉద్రిక్తతలు' హింసాత్మక సంఘటనలు జరుగకుండ ప్రభుత్వం శాంతి భద్రతలు ' సంరక్షించే చర్యలు చేపట్టాలి. వ్యాయామం 'మెడిటేషన్ యోగ 'ఉదయం వాకింగ్ 'జాగింగ్ సైక్లింగ్ 'స్విమ్మింగ్' షటిల్ 'బ్యాడ్మింటన్ లాంటి క్రీడల్లో పాల్గొనాలి. పబ్లిక్ 'ప్రైవేట్ 'రంగాలలో పట్టణాలలో' గ్రామాలలో' పబ్లిక్ పార్కులను 'రిక్రియేషన్ సౌకర్యాలను ఏర్పాటు చెయ్యాలి. ప్రభుత్వం 'స్థానిక సంస్థలు విద్యా సంస్థలు 'మహిళా' యువజన సంఘాలు 'సామాజిక 'సాంస్కృతిక స్వచంద సంస్థలు' పౌరసమాజం మానసిక ఆరోగ్య అక్షాస్యత పరి వ్యాప్తికి చిత్త శుద్ధి తో కృషి చేస్తూ శారీరక మానసిక ఆరోగ్యమే మనిషి ప్రగతికి తొలి.మెట్టుఅనేలక్ష్యంతో ముందుకు సాగాలి."మానసిక ఆరోగ్యమే మహాభాగ్యం "అన్నది నినాదం కాకుండా విధానంగా వర్ధిల్లాలి.

**తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి**

## చింతూరులో జమాల్ ఖాన్ సేవలను అభినందించిన మంత్రి వాసం శెట్టి సుభాష్



ఎటపాక: అక్టోబర్ 9 ప్రజా స్వేచ్ఛ

చింతూరు వరద బాధితులకు సహాయం అందిస్తున్న జమాల్ ఖాన్ ట్రస్ట్ సేవలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ప్రశంసించారు. జమాల్ ఖాన్ ప్రజల కష్టాల్లో అండగా నిలుస్తూ చేస్తున్న సేవలు ఎంతో గొప్పవని పేర్కొంటూ, నూరేళ్ళు ఆయురారోగ్యాలతో ఇలాగే మానవ సేవలను కొనసాగించాలి అని ఆయన ఆకాంక్షించారు. మంత్రి సుభాష్, ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికల్లో మిరియాల శిరీషా దేవి విజయంలో విశేష కృషి చేసిన జమాల్ ఖాన్ సేవలను ప్రత్యేకంగా అభినందించారు.ఈ సందర్భంగా, మంత్రి సుభాష్ మాట్లాడుతూ, "జమాల్ ఖాన్ పేద ప్రజలకు అందిస్తున్న ఆపన్న హస్తం ఎనలేనిది. ఆయన తెలుగుదేశం పార్టీకి కీర్తిని పెంచే విధంగా ఇలాగే సేవలు చేయాలని నేను ఆశిస్తున్నాను. ఈ ప్రాంత ప్రజలను ఆందోళనకు గురి చేస్తున్న ప్రధాన సమస్య పోలవరం పునరావాస ప్యాకేజీ. ఈ సమస్యను సీఎం చంద్రబాబు నాయుడు గారు అసెంబ్లీలోనూ, ఇతర వేదికల్లోనూ ప్రస్తావించారని, త్వరలోనే దీన్ని పరిష్కరించేందుకు చోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీషా దేవితో కలిసి నేనూ నా వంతు కృషి చేస్తానని" తెలియజేశారు.కార్యక్రమంలో పాల్గొన్న రంపచోడవరం నియోజకవర్గ ఇంచార్జ్ చల్లబోయిన శ్రీనివాస్, "జమాల్ ఖాన్ తన వైద్య వృత్తిలో సంపాదించిన సగం సంపాదనను పేదలకు పంచడం మన ప్రాంతానికి గర్వకారణం," అని కొనియాడారు. అలాగే, అసెంబ్లీ సెగ్మెంట్ విజయంలో జమాల్ ఖాన్ కీలక పాత్ర పోషించారని, ఆయన సేవలు మరెన్నో కొనసాగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో వరదల్లో ఇళ్లు కోల్పోయిన 30 కుటుంబాలకు గృహ నిర్మాణ సామగ్రిని జమాల్ ఖాన్ అందించారు. పంచాయతీకి చెత్త సేకరణ కోసం ట్రక్కును కూడా అందజేశారు.జమాల్ ఖాన్ మాట్లాడుతూ, "జగమంత కుటుంబం నాది, నాకు కులం లేదు, మతం లేదు, నాకు తెలిసింది ఒక్కటేమానవసేవ. జీవించినంతకాలం ఈ సేవలను కొనసాగిస్తాను," అని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ప్రజలందరికీ ఆయన ధన్యవాదాలు తెలియజేశారు. పిలిచిన వెంటనే వారి ఆహ్వానాన్ని స్వీకరించి చింతూరుకు విచ్చేసిన మంత్రి వాసంశెట్టి సుభాష్ గారికి జమాల్ ఖాన్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

### మానవసేవకు నిలువెత్తు నిదర్శనం

జమాల్ ఖాన్ ట్రస్ట్ ద్వారా జరుగుతున్న ఈ సేవా కార్యక్రమం, చింతూరు ప్రాంత ప్రజల జీవితాల్లో వెలుగులు నింపడం మాత్రమే కాక, ప్రతి ఒక్కరికీ మానవ సేవే మాధవ సేవ అని నిరూపించిన వ్యక్తి వారి మార్గంలో యువత యువకులు నడవాలని , పలువురు పెద్దలు కొనియాడారు. కార్యక్రమంలో అశేషమైనటువంటి ప్రజానీకం విలీన మండలాల నుండి పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై జై జమాల్ ఖాన్ అంటూ నినాదాలు చేశారు అంటే ఒక శక్తి అని ఒక ప్రజా యూదుడని తెలుగుదేశానికి బలమైన నాయకుడు అని ఈ ప్రాంత ప్రజలు అభివృద్ధిలో భాగస్తులవటం ఆనందంగా ఉందని పలువురు ప్రసంగాలలో తెలియజేశారు

## నారోజు విమలమ్మకు ఘన నివాళులర్పించిన కర్నె ప్రభాకర్, జాజుల శ్రీనివాస్ గౌడ్





మహేశ్వరం నియోజకవర్గం ప్రతినిధి అక్టోబర్ 09 ప్రజా స్వేచ్ఛ

శ్రీ శ్రీ విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు నారొజు కుమారస్వామి చారి మాతృ మూర్తి నారోజు విమలమ్మ ఇటీవలే స్వర్గస్తులైన విషయం తెలిసిందే. ఐతే బుధవారం వారి ద్వాదశ దినకర్మ సందర్భంగా మాజీ ఎంఎల్సి మరియు బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కర్నె ప్రభాకర్ మరియు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ విమలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అలాగే వారి కుటుంబసభ్యులను పరామర్శించి మనో ధైర్యం నింపారు. ఈ కార్యక్రమంలో వారి వెంట ఇతర నాయకులు, కుమారస్వామి చారి బంధువులు తదితరులు పాల్గొన్నారు.

## బిజినెస్

# యూపీఐ యూజర్లకు ఆర్‌బీఐ గుడ్‌న్యూస్..
## యూపీఐ లైట్ లిమిట్ భారీగా పెంపు..!

### పండుగల వేళ ధరల కుతకుత..
### ఆర్‌బీఐ నిర్ణయంతో తగ్గని ఈఎంఐల భారం..!



ద్రవ్యోల్బణం పెరుగుతూ వస్తున్నది. ఓ వైపు దసరా, దీపావళి పండుగల నేపథ్యంలో నిత్యావసర వస్తువుల ధరలు భారీగా పెరుగుతున్నాయి. మరో వైపు రిజర్వ్ బ్యాంక్ సైతం వరుసగా పదోసారి రెపోరేటును యథావిధిగా కొనసాగిస్తున్నట్లు స్పష్టం చేసింది. దీంతో పెరిగిన గృహ రుణాల రేట్లను ఇప్పట్లో తగ్గే అవకాశాలు కనిపించడం లేదు. ఇజ్రాయెల్ ఇరాన్ మధ్య నెలకొన్న యుద్ధ వాతావరణం, దేశీయ ద్రవ్యోల్బణం రేట్లను దృష్టిలో పెట్టుకొని రిజర్వ్ బ్యాంక్ ద్రవ్య విధాన కమిటీ నిర్ణయం తీసుకున్నట్లుగా అంచనా వేస్తున్నారు. ప్రస్తుతం కూరగాయలు, పప్పులు, నూనెలు, మసాలాల వరకు అన్నింటి ధర భారీగానే పలుకుతున్నాయి.టమాటా రిటైల్ మార్కెట్‌లో కిలో రూ.100 నుంచి రూ.120 వరకు విక్రయిస్తున్నారు. బంగాళదుంప దిగుబడి మార్కెట్‌లకు చేరుతున్నా ధర మాత్రం తగ్గడం లేదు. కిలో ఆలుగడ్డలు రూ.30 నుంచి రూ.40 వరకు పలుకుతున్నది. పప్పుల ధరలు కిలోకు రూ.160 నుంచి రూ.180 వరకు ఉన్నది. కిలో పిండి రూ.35 నుంచి రూ.40 వరకు పెరిగింది. దీంతో వంటిల్లుపై భారీగా ప్రభావం పడుతున్నది. జనం సంపాదనలో అధిక భాగం తినేందుకే ఖర్చు చేయాల్సి వస్తున్నది. పెరుగుతున్న ద్రవ్యోల్బణం అరికట్టేందుకు ఫిబ్రవరి 2023లో రిజర్వ్ బ్యాంక్ రెపోరేటును 6.50శాతానికి పెంచింది. అప్పటి నుంచి రుణాలపై వడ్డీ భారం పెరిగింది. ప్రతినెలా రూ.2వేల నుంచి రూ.10వేల వరకు అదనంగా చెల్లించాల్సిన పరిస్థితి ఎదురైంది. గృహ రుణాలు జారీ చేసే బ్యాంకులు సైతం ఈఎంఐని పెంచాయి. అదే రేటుతో 20 సంవత్సరాలు ఉన్న ఈఎంఐని 25 నుంచి 27 సంవత్సరాలకు పెంచాయి. దీంతో రెపోరేటు కారణంగా రుణ గ్రహీతలు పెద్ద ఎత్తున బ్యాంకులకు ఈఎంఐలు చెల్లించడానికే సంపాదన సరిపోతున్నది. రిజర్వ్ బ్యాంక్ రెపోరేట్లను తగ్గిస్తేనే బ్యాంకులు వడ్డీరేట్ల నుంచి జనానికి ఉపశమనం కలిగే అవకాశం ఉన్నది. ఇజ్రాయెల్ %-% ఇరాన్ సంక్షోభం దృష్ట్యా ద్రవ్యోల్బణం సైతం తగ్గే అవకాశాలు కనిపించడం లేదు. ద్రవ్యోల్బణం అదుపులో ఉంచేందుకు ఆర్‌బీఐ రెపోరేటును ఎక్కువగా ఉండేలా చూసుకుంటుందని ఆర్థిక నిపుణులు పేర్కొంటున్నారు. ఆర్‌బీఐ నిర్ణయంతో సాధారణ ప్రజలే ఇబ్బందులకు గురయ్యే అవకాశం ఉంటుంది.

యూపీఐ యూజర్లకు ఆర్‌బీఐ శుభవార్త చెప్పింది. . యూపీఐ 123Pay లావాదేవీల పరిమితిని రూ.5వేల నుంచి రూ.10వేలకు, యూపీఐ వాలెట్ లిమిట్‌ను రూ.2వేల నుంచి రూ.5వేలకు పెంచుతున్నట్లు ఆర్‌బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ బుధవారం ప్రకటించారు. ఎంపీసీ సమావేశం అనంతరం శక్తికాంత దాస్ మాట్లాడారు. డిజిటల్ చెల్లింపులను పెంచడం, చిన్న లావాదేవీలపై యూపీఐ లైట్‌ని ఉపయోగించే వారికి సౌకర్యాలను విస్తరించడమే పరిమితి పెంచడానికి ప్రధాన లక్ష్యమన్నారు.డిజిటల్ చెల్లింపులను ప్రోత్సహించేందుకే ఆర్‌బీఐ ఈ నిర్ణయం తీసుకుందని మార్కెట్ వర్గాలు సైతం పేర్కొంటున్నాయి. కోటక్ సెక్యూరిటీస్ ప్రకారం.. వినియోగదారులకు కోసం ఆర్‌బీఐ ఈ నిర్ణయం తీసుకుందని.. యూజర్లు స్వాగతించాలన్నారు. డిజిటల్ చెల్లింపుల ప్రయోజనాన్ని పెంచడం, చిన్న లావాదేవీల కోసం యూపీఐ లైట్ వాలెట్‌ని ఉపయోగించే. యూపీఐ లైట్ వాలెట్‌ను ఉపయోగించే వారికి మరింత సౌకర్యాన్ని




అందించడం ప్రధాన లక్ష్యం. ఇది డిజిటల్ లావాదేవీల ప్రక్రియను మరింత వేగవంతం చేస్తుందని పేర్కొంది. యూపీఐ లైట్ వాలెట్ పరిమితిని రూ.2వేల నుంచి రూ.5 వేలకు పెంచడంతో చిన్నపాటి విలువైన లావాదేవీలు సులభతరం కానున్నాయి. యూపీఐ లైట్ అకౌంట్‌లో యాడ్ చేసుకోవచ్చు. ప్రతి లావాదేవీకి బ్యాంక్ సర్వర్ నుంచి యాక్సెస్ లేకుండానే చెల్లింపులు చేసేలా సులభతరం కానున్నది. రోజువారీ చెల్లింపులను సులభతరం చేయనున్నది. . యూపీఐ 123Pay లావాదేవీల కోసం నాలుగు పద్ధతులను అందించనున్నది. యూపీఐ 123పే అనేది ఏకీకృత చెల్లింపుల ఇంటర్‌ఫేస్‌ను సురక్షితమైన పద్ధతిలో ఉపయోగిస్తుంటారు. ఫీచర్ ఫోన్ వినియోగదారుల కోసం తక్షణ చెల్లింపుల వ్యవస్థ. యూపీఐ 123 Pay ద్వారా, ఫీచర్ ఫోన్ వినియోగదారులు ఐవీఆర్ (ఇంటరాక్టివ్ వాయిస్ రెస్పాన్స్) నంబర్స్, ఫీచర్ ఫోన్‌లలో యాప్ ఫంక్షనాలిటీ, మిస్డ్ కాల్ ఆధారిత విధానం, సౌండ్ ఆధారిత సిస్టమ్‌కి కాల్ చేయడం ద్వారా లావాదేవీలు జరిపే సదుపాయం ఉన్నది. ప్రస్తుతం 12 భాషల్లో అందుబాటులో ఉన్నది. యూపీఐ లైట్ ఎం-పిన్ ఎంటర్ చేయాల్సిన అవసరం లేకుండానే యూపీఐ పేమెంట్స్ చేసేందుకు యూపీఐ లైట్ సేవలు ఉపయోగపడనున్నాయి.

## త్వరలో భారత్ మార్కెట్లో శాంసంగ్ గెలాక్సీ ఏ16 5జీ లాంచింగ్..

దక్షిణ కొరియా ఎలక్ట్రానిక్స్ దిగ్గజం శాంసంగ్ తన మిడ్ రేంజ్ శాంసంగ్ గెలాక్సీ ఏ16 5జీ ఫోన్ త్వరలో భారత్ మార్కెట్లో ఆవిష్కరించనున్నది. ఇటీవలే గ్లోబల్ మార్కెట్లో ఆవిష్కరించిన శాంసంగ్ గెలాక్సీ ఏ16 5జీ ఫోన్ బ్లూ బ్లాక్, గోల్డ్, లైట్ గ్రీన్ రంగుల్లో లభిస్తుందని తెలుస్తోంది. ఆరేండ్ల పాటు సెక్యూరిటీ, ఆరేండ్ల పాటు ఓఎస్ అప్ డేట్స్ అందిస్తుంది. శాంసంగ్ గెలాక్సీ ఏ16 5జీ ఫోన్ 4 జీబీ ర్యామ్ విత్ 128 జీబీ స్టోరేజీ వేరియంట్ సుమారు రూ.23 వేలు (249 యూరోలు) పలుకుతుంది. శాంసంగ్ గెలాక్సీ ఏ16 5జీ ఫోన్ మీడియాటెక్ డైమెన్సిటీ 6300 సూపర్ అమోలెడ్ స్క్రీన్, ట్రిపుల్ రేర్ కెమెరా యూనిట్ విత్ అల్ట్రా వైడ్ లెన్స్ ఉంటుంది. శాంసంగ్ గెలాక్సీ ఏ16 5జీ ఫోన్ ఎక్స్ నోస్ 1330 ఎస్వోసీ చిప్ సెట్ తో గ్లోబల్ మార్కెట్లో ఆవిష్కరించారు. 90 హెర్ట్జ్ రీఫ్రెష్



రేటుతోపాటు 6.5 అంగుళాల ఫుల్ హెచ్డీ౦ (1080ఐ2340 పిక్సెల్స్) సూపర్ అమోలెడ్ స్క్రీన్ కలిగి ఉంటుంది. ఆండ్రాయిడ్ 14 బేస్డ్ వన్ యూఐ 6.1 ఓఎస్ పై పని చేస్తుంది. శాంసంగ్ గెలాక్సీ ఏ16 5జీ ఫోన్ 50-మెగా పిక్సెల్ ప్రైమరీ సెన్సర్ కెమెరా, 5-మెగా పిక్సెల్ సెన్సర్ విత్ అల్ట్రావైడ్ లెన్స్ కెమెరా, 2-మెగా పిక్సెల్ మాక్రో కెమెరా, సెల్ఫీలూ వీడియో కాల్స్ కోసం 13 మెగా పిక్సెల్ సెన్సర్ కెమెరా ఉంటాయి. 25 వాట్ల వైర్డ్ ఫాస్ట్ చార్జింగ్ మద్దతుతో 5000 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీ ఉంటుంది. డ్యుయల్ 5జీ, ఎన్ఎఫ్సీ, జీపీఎస్, బ్లూటూత్ 5.3, వై-ఫై, యూఎస్బీ టైప్ సీ కనెక్టివిటీ కలిగి ఉంటుంది.

# ఐసీసీ నుంచి ఊహించని గిఫ్ట్ పట్టేసిన హార్దిక్ పాండ్యా

ఐసీసీ కొత్త ర్యాంకింగ్స్ జాబితాను విడుదల చేసింది. తాజా ర్యాంకింగ్స్‌లో టీమిండియా ఆటగాళ్లు ఊహించని సర్‌ప్రైజ్ పొందారు. బంగ్లాదేశ్‌తో జరిగిన తొలి టీ20 మ్యాచ్‌లో అద్భుత ప్రదర్శన చేసిన హార్దిక్ పాండ్యా ఆల్‌రౌండర్ల ర్యాంకింగ్స్‌లో దూసుకొచ్చాడు. ఐసీసీ కొత్త ర్యాంకింగ్స్ జాబితాను విడుదల చేసింది. తాజా ర్యాంకింగ్స్‌లో టీమిండియా ఆటగాళ్లు ఊహించని సర్‌ప్రైజ్ పొందారు. బంగ్లాదేశ్‌తో జరిగిన తొలి టీ20 మ్యాచ్‌లో అద్భుత ప్రదర్శన చేసిన హార్దిక్ పాండ్యా ఆల్‌రౌండర్ల ర్యాంకింగ్స్‌లో దూసుకొచ్చాడు. బంగ్లాతో జరిగిన తొలి టీ20 మ్యాచ్‌లో 39 పరుగులతో విన్నింగ్ ఇన్నింగ్స్ ఆడిన హార్దిక్.. బౌలింగ్‌లోనూ 1 వికెట్ తీయగలిగాడు. తన ఆటతో జట్టుకు విజయాన్ని అందించిన పాండ్యా.. ప్రస్తుతం టీ20 ఆల్ రౌండర్ ర్యాంకింగ్స్ జాబితాలో 4 స్థానాలు ఎగబాకి 3వ ర్యాంక్‌ను కైవసం చేసుకున్నాడు. బంగ్లాదేశ్‌తో జరిగే మిగిలిన రెండు మ్యాచ్‌ల్లోనూ హార్దిక్ తన ప్రదర్శనను కొనసాగిస్తే నంబర్ 1గా నిలిచే అవకాశం ఉంది. హార్దిక్ 216 రేటింగ్ పాయింట్లతో




మూడో స్థానంలో ఉండగా, ఇంగ్లండ్‌కు చెందిన లియామ్ లివింగ్‌స్టన్ అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. ఆయనతో పాటు నేపాల్‌కు చెందిన దీపేంద్ర సింగ్ ఐరీ రెండో స్థానంలో ఉన్నారు. దానికితోడు బంగ్లాదేశ్‌తో జరిగిన రెండు మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌లో రవీంద్ర జడేజా అద్భుత ప్రదర్శన కనబరిచాడు. దానిని సద్వినియోగం చేసుకున్న జడేజా టెస్టు ఆల్‌రౌండర్ల ర్యాంకింగ్స్‌లో నంబర్‌వన్‌గా కొనసాగుతున్నాడు. 468 రేటింగ్ పాయింట్లతో జడేజా మొదటి స్థానంలో ఉండగా, 358 రేటింగ్ పాయింట్లతో ఆర్ అశ్విన్ రెండో స్థానంలో కొనసాగుతున్నాడు. అలాగే, బంగ్లాదేశ్‌తో జరిగిన టెస్ట్ సిరీస్‌లో అద్భుతమైన బౌలింగ్ ప్రదర్శన చేసిన ఫాస్ట్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రా, ఐసీసీ టెస్ట్ బౌలర్ ర్యాంకింగ్స్‌లో కూడా చాలా ప్రయోజనం పొందాడు, ప్రస్తుతం, బుమ్రా 870 రేటింగ్ పాయింట్లతో టెస్ట్ బౌలర్ ర్యాంకింగ్స్‌లో మొదటి స్థానంలో ఉన్నాడు. అతనితో పాటు బంగ్లాదేశ్‌తో జరిగిన టెస్టు సిరీస్‌లో అద్భుత బ్యాటింగ్ ప్రదర్శన కనబరిచిన యశస్వి జైస్వాల్ ఐసీసీ టెస్టు బ్యాట్స్‌మెన్ ర్యాంకింగ్స్‌లో 2 స్థానాలు ఎగబాకాడు. ప్రస్తుతం జైస్వాల్ 792 రేటింగ్ పాయింట్లతో మూడో స్థానంలో కొనసాగుతున్నాడు.

# అభిమాని కోసం కారు ఆపిన రోహిత్

టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ మరోసారి తన మంచి మనసు చాటుకున్నాడు. ముంబైలోని ఓ సిగ్నల్ వద్ద అభిమానికి సెల్ఫీ ఇచ్చాడు. అంతేకాదు షేక్ హ్యాండ్ ఇచ్చి.. పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశాడు. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో తెగ వైరలవుతోంది. 'హిట్‌మ్యాన్ గ్రేట్', 'రోహిత్ సూపర్' అంటూ ఫాన్స్ కామెంట్స్ చేస్తున్నారు. ఇటీవల బంగ్లాదేశ్ టెస్టు సిరీస్‌లో ఆడిన రోహిత్ శర్మ.. న్యూజిలాండ్‌తో మూడు మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌కు సిద్ధమవుతున్నాడు. అక్టోబర్ 16 నుంచి బెంగళూరులో జరగనున్న తొలి టెస్టు కోసం రోహిత్ ప్రాక్టీస్ చేస్తున్నాడు. ప్రాక్టీస్ చేసేందుకు రోహిత్ తన లంబోర్ఘిని కారులో ముంబైలోని జియో పార్క్ స్టేడియంకు వెళ్తుండగా ఓ సిగ్నల్ వద్ద ఆగాడు. ఆ సమయంలో హిట్‌మ్యాన్‌ను చూసిన ఓ లేడి ఫ్యాన్.. కారు వద్దకు పరిగెత్తుకుంటూ వెళ్ళింది. సెల్ఫీ అడగ్గానే



రోహిత్ ఫోటోకు ఫోజు ఇచ్చాడు. ఈ రోజు తన బర్త్‌డే అని ఆమె చెప్పగా.. షేక్ హ్యాండ్ ఇచ్చి విషెష్ తెలియజేశాడు. దాంతో ఆ అమ్మాయి సంతోషపడిపోయింది.

## స్పోర్ట్స్

### భారత్‌తో టెస్టు సిరీస్‌కు జట్టును ప్రకటించిన న్యూజిలాండ్




ప్రస్తుతం స్వదేశంలో బంగ్లాదేశ్‌తో భారత్ టీ20 సిరీస్ ఆడుతోంది. అక్టోబర్ 12న చివరి టీ20 జరగనుంది. ఇక సొంతగడ్డపై అక్టోబర్ 16 నుంచి న్యూజిలాండ్‌తో రోహిత్ సేన టెస్టు సిరీస్ ఆడనుంది. మూడు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్ కొసం న్యూజిలాండ్ క్రికెట్ బోర్డు 17 మందితో కూడిన జట్టును ప్రకటించింది. టామ్ లాథమ్ నేతృత్వంలోని కివీస్ జట్టు త్వరలోనే భారత్ చేరుకోనుంది. ఈ సిరీస్ కోసం బీసీసీఐ జట్టును ప్రకటించాల్సి ఉంది. స్టార్ బ్యాటర్ కేన్ విలియమ్సన్ గాయం కారణంగా భారత్‌తో మొదటి టెస్టుకు దూరమయ్యాడు. ఇటీవల శ్రీలంకతో జరిగిన రెండవ టెస్టులో కేన్ మామ గజ్జల్లో గాయం అయింది. రెండో టెస్టుకు అతడు అందుబాటులో ఉంటాడు. ప్రస్తుతం పునరావాసం పొందుతున్న కేన్.. భారత్‌కు ఆలస్యంగా రానున్నాడు. అతడి స్థానములో మార్క్ చాప్‌మన్‌ను (మొదటి టెస్టు కోసం) ఎంపిక చేశారు. మైఖేల్ బ్రేస్‌వెల్ మొదటి టెస్ట్ ఆడిన అనంతరం స్వదేశం వెళ్లిపోనున్నాడు. సిరీస్‌లోని మిగిలిన మ్యాచ్‌లకు అతని స్థానంలో ఇష్ సోధిని సెలెక్ట్ చేశారు.

న్యూజిలాండ్ జట్టు: టామ్ లాథమ్ (కెప్టెన్), టామ్ బ్లండెల్ (కీపర్), మైఖేల్ బ్రేస్‌వెల్, మార్క్ చాప్‌మన్, డెవాన్ కాన్వే, మాట్ హెన్రీ, డారిల్ మిచెల్, విల్ ఓ'రూర్క్, అజాజ్ పటేల్, గ్లెన్ ఫిలిప్స్, రచిన్ రవీంద్ర, మిచెల్ సాంట్నర్, బెన్ సియర్స్, ఇష్ సోధి, టిమ్ సౌథీ, కేన్ విలియమ్సన్, విల్ యంగ్.




Printed, published and Owned by Tarigoppula Mahender, Printers Karshak Art Printers,Hyderabad
and Published by office 2-6-376, Jaipuri Colony, Nagole Village, Uppal Mandal, District Ranga Reddy,Post GSI, 500068-Telangana
RNI No. APTEL/2012/46853. E Mail. ID: prajaswecha@gmail.com, Web Site, www.prajaswecha.com cell 9381910611,7989289492